# కరీంనగర్ వార్త

బుధవారం 7, సెప్టెంబర్ 2022 | 16 పేజీలు


## సంక్షేమ హాస్టళ్లలో స్వచ్ఛ వారోత్సవాలు నిర్వహించాలి

కలెక్టర్ ఆర్‌వి కర్ణన్



16వ పేజీలో...

# రెవెన్యూ వ్యవస్థ.. ఛిన్నాభిన్నం



- రాజ్యాంగ హక్కుల్ని విస్మరించారు
- రాజకీయ నిర్ణయాలకే ప్రాధాన్యత
- చట్ట విరుద్ధంగా సర్దుబాటు
- కక్ష సాధింపుల్లో వీఆర్వోలు

రెవెన్యూ వ్యవస్థ చిన్నాభిన్నమైంది. చెట్టుకొకరు పుట్టకొకరు చెల్లాచెదురయ్యారు. రాజ్యాంగ హక్కుల్ని విస్మరించారు. రాజకీయ నిర్ణయాలకే ప్రాధాన్యత ఇచ్చారు. వెరసి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని భయపడి విధుల్లో చేరారు. చట్టవిరుద్ధంగా సర్దుబాటు పేరిట సర్దుబాటు చేశారు. ఒకే గొడుగు కింద పనిచేస్తున్న వీఆర్వోల పరిస్థితి అగమ్యగోచరంగా తయారై చివరకు కక్షసాధింపుల్లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. బ్రిటీషు కాలం నాటి రెవెన్యూ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం కూకటి వేళ్లతో పెకలించింది.

2 లో..

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:**




# పిట్టల్లా రాలుతున్నా.. పట్టింపేదీ?



గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏలు) పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. నిజాంకాలం నాటి నుంచి పనిచేస్తున్న వీరం దరూ ఉద్యోగ భద్రత కోసం రోడ్డున పడ్డారు. విధులు బహిష్కరించి సమ్మెబాట పట్టిన వీరిని ఎలాగైనా అణచివేయటానికి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వాపోతున్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన

- మాటతప్పిన ప్రభుత్వం
- మనస్థాపంతో వీఆర్ఏలు
- 44వ రోజుకు పోరాటం

## నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- విద్యుత్ అధికారులకు 3 లక్షల చెక్కు అందజేసిన మంత్రి గంగుల



2వపేజీలో...

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

2 లో..



**తంగళపల్లి, ప్రభాతవార్త :** గర్భిణీగా రిజిస్ట్రేషన్ అయిన తర్వాత మహిళలకు మూడు, నాలుగు ఆంటినెంటల్ చెకప్‌లు, మొదటి కాన్పులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, సబ్ సెంటర్‌ల బాధ్యులకు సూచించారు. మంగళవారం తంగళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## డెంగ్యూ, సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు

**జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** డెంగ్యూ, విషజ్వరాలు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు.




2 లో..

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్





మొదటి పేజీ తరువాయి

అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలవుతున్న కార్యక్రమాల ప్రగతిని తంగళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ నెల 15, 22వ తేదీల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేపట్టే నులిపురుగుల నివారణ ఆలే ్బండజోల్ మాత్రల పంపిణీ కార్యచరణపై ఏఎన్ఎంలను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగారు. డివార్మింగ్ కార్యక్రమంలో మీ టార్గెట్ ఎంత అంటూ ప్రశ్నించారు. పిల్లలు ఎంత మంది అని అడిగారు. సరైన సమాధానం ఏఎన్ఎంలు చెప్పకపోవడంతో ఈ కార్యక్రమంపై అందరూ ఏఎన్ఎంలకు శిక్షణను ఏర్పాటు చేయాలని ప్రోగ్రాం అధికారి డాక్టర్ మహేష్‌కు సూచించారు. ఏన్ఎంలు కూడా తమ పరిధిలోని అంగన్వాడీలతో ఈ కార్యక్రమంలో మాత్రల పంపిణీపై సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. తంగళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్న బోనాల, పెద్దూరు, చంద్రంపేట, తంగళపల్లి సబ్ సెంటర్ల పరిధిలోని ప్రతి అంగన్వాడీ కేంద్రం, పాఠశాలలు, జూనియర్ కళాశాలలోని 1-19 సంవత్సరాలు గల నూరుశాతం పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చూడాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జ్వర లక్షణాలతో ఎవరైనా బాధపడుతుంటే వెంటనే పరీక్షలు చేయాలన్నారు. ఎవరైనా టైఫాయిడ్, డెంగ్యూలాంటి సీజనల్ వ్యాధులతో బాధపడుతుంటే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. దగ్గు సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి టీబీ పరీక్షలు చేయాలన్నారు. గర్భిణీలు నమోదు, ప్రసవం వరకు వారిని పర్యవేక్షించే తీరుపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో గర్భిణీల నమోదు 93 శాతంకు పైగా ఉండగా మిగిలిన వారిని ఎందుకు నమోదు చేయలేదని ఏఎన్ఎంలను ప్రశ్నించారు. మాతా శిశు మరణాలు జీరో చేయాలన్నారు. ప్రధానంగా గర్భిణీలకు మూడు, నాలుగు ఆంటినెంటల్ చెకప్‌లు జిల్లా ఆసుపత్రిలో ఏఎన్ఎంలు చేయించే విషయంపై దృష్టిసారించాలని సూచించారు. జిల్లాలో ప్రసవాలు 60 శాతం సాధారణ కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 40 శాతం మాత్రమే ప్రైవేటు ఆసుపత్రుల్లో జరుగుతున్నాయని తెలిపారు. మొదటి కాన్పు ప్రసవాల విషయం చూసుకుంటే 20 శాతం మాత్రమే ప్రభుత్వాసుపత్రుల్లో, 80 శాతం ప్రైవేటు ఆసుపత్రుల్లో జరుగుతున్నాయని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాలలో చాలా మటుకు సీజేరియన్‌లో జరుగుతున్నాయని, దీనివల్ల పేద ప్రజలపై ఆర్థికభారం పడుతుందన్నారు. మరోవైపు బాలింతలు కూడా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో సతమతమయ్యే అవకాశం ఉందన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని మొదటి కాన్పులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అయ్యేలా గర్భిణీలను వారి కుటుంబ సభ్యులను ఏఎన్ఎంలు మోటీవేట్ చేయాలన్నారు. తంగళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం వందశాతం జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో ఏ ప్రభుత్వ ఆసుపత్రిలోనైనా ఏఎన్ఎంను పోస్ట్ ఔట్ సోర్సింగ్ కింద తీసుకునేందుకు పర్మిషన్ వచ్చి ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు అందజేస్తే వెంటనే భర్తీకి చర్యలు తీసుకుంటాని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ రజిత, ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మీనాక్షి, ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మహేష్, తంగళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంతోష్, సబ్ సెంటర్ ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మొదటి పేజీ తరువాయి

**- విద్యుత్ అధికారులకు 3 లక్షల చెక్కు అందజేసిన మంత్రి గంగుల**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గంలోని వినాయక మండపాలకు అవసరమైన కరెంట్ కోసం మంత్రి గంగుల కమలాకర్ తన సొంత నిధులు 3 లక్షల చెక్కును ఎలక్ట్రిసిటీ



అధికారులకు అందజేశారు. మంగళవారం మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో వినాయక మండపాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే విషయంలో ఎలక్ట్రిసిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కరీంనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతియేటా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు విద్యుత్ బిల్లులు తానే చెల్లిస్తున్నానని గుర్తు చేశారు. వినాయక మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు సురక్షితమైన నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండపాల వద్ద సురక్షితమైన విద్యుత్ సరఫరా చర్యలు చేపట్టేలా.. అధికారులను ఆదేశించామని తెలిపారు. వినాయక మండప నిర్వాహకులను కరెంట్ బిల్లు పేరుతో ఇబ్బందులకు గురి చేయెుద్దని హెచ్చరించారు. అవసరమైతే మరిన్ని నిధులు అందజేస్తామని వెల్లడించారు. కొన్ని చోట్ల ఇబ్బందులు చేసినట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. వినాయక మంటప నిర్వాహకులు విద్యుత్ అధికారులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఎస్ఈ గంగాధర్, డిఈ రాజిరెడ్డి, ఏడీఈలు సుదీర్, రాజు, పలువురు ఏఈలున్నారు.

# డెంగ్యూ, సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు

మొదటి పేజీ తరువాయి



మంగళవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పట్టణంలోని జ్యోతినగర్‌లో ఇంటింటా పరిసరాలను పరిశీలించారు. ఇంటిలో ఉన్న కూలర్లు పూలకుండీలు టైర్లు పరిశీలించి నీరు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్లలో ఉన్న కూలర్లు, పూల కుండీలు, టైర్లు కొబ్బరి బొండాలు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఇంటిని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి మంగళ, శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్, నగరపాలక సంస్థ కమిషనర్ సేవా ఇస్లావత్ , డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, శానిటేషన్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులున్నారు.

# పిట్టల్లా రాలుతున్నా... పట్టింపేదీ?

మాట తప్పారని, మనస్థాపంతో ఇలాంటి చిరుద్యోగులు డిమాండ్లు నెరవేరక ఇప్పటికే చాలామంది పిట్టల్లా రాలిపోతున్నారు. అయినా కూడా వీరిపట్ల ప్రభుత్వం పట్టింపు లేకపోవడంతో సీఎం ఇచ్చిన మాటకు విలువ లేకుండా పోయిందని 44వ రోజుకు చేరిన సమ్మె పోరాటంలో విషాధాలు సైతం నెలకొని ఉన్నాయి. అర్హత ఉన్న వారికి ఉద్యోగ భద్రత, పేస్కేలు, కనీస వేతనం, వారసత్వ ఉద్యోగాల్లో నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం ముందు వీరి డిమాండ్లు ఉంచారు. సమ్మెకు దిగిన వీఆర్ఏలకు తోటి ఉద్యోగుల వరుస మరణాలు ఆందోళన కలిగిస్తున్నా, డిమాండ్లను సాధించేవరకు వెనుకడుగు వేసేది లేదని, తహశీల్దార్ కార్యాలయం ఎదుట 43 రోజుల క్రితం టెంట్ వేసుకొని సమ్మెలో ఉన్న వారందరూ వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తూనే ఉన్నారు. వంటా వార్పు, రోడ్లు ఊడ్చటం, అర్ధనగ్న ప్రదర్శనలు, కార్యాలయాల ముట్టడి సైతం నిర్వహించి డిమండ్ల కోసం ఆరాటపడుతున్నారు. సుధీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ఈ ఏడాది జులై 25వ తేదీ నుంచి వీఆర్ఏలు సమ్మెబాట పట్టారు. ముఖ్యమంత్రి హామీ నెరవేరుతుందని ఆశపడ్డ వీరి ఆశలు అడియాశలు అవుతున్నాయి. కేసీఆర్ ప్రకటించిన ప్రకారమే తమకు పే స్కేలు అమలు చేయాలని, పిహెచ్‌డి, పిజి, ఎంటెక్, బి.టెక్ వంటి ఉన్నత చదువులు ఉన్న వారికి పదోన్నతులు కల్పించాలని ప్రధాన డిమాండ్. 2016లో విఆర్ఏలకు పదోన్నతి కల్పించాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. జిల్లాల సంఖ్య పెంపు, రెవెన్యూ డివిజన్ల సంఖ్య పెరుగుదల, మండలాలు సైతం ఇబ్బడి ముబ్బడిగా పెంచటంతో వారి పదోన్నతికి బ్రేక్ పడింది. అప్పట్లో కొత్తగా వీఆర్ఏలను రిక్రూట్ చేస్తారని భావించారు. ధరణీ ప్రవేశించిన సమయంలో కూడా ఒక కలం పోటుతో కొంత మంది విఆర్వోలను తొలగించటంతో వీరి పనిభారం వీఆర్ఏల మీద పడింది. దీంతో తమ కనీస హక్కులు అమలు కావటం లేదన్న ఆందోళనలో ఈ చిరుద్యోగులు సమ్మెకు దిగారు. ఏది ఏమైనా సమ్మె మొదలైన నాటి నుంచి ఈ నాటి వరకు ఉద్యోగ భద్రత మాట ఎలా ఉన్నా మరోవైపు వారికి లభిస్తున్న కనీస గౌరవ వేతనం సమ్మె ప్రభావం వల్ల రాకపోవటంతో కుటుంబాలు గడవక హాలో లక్ష్మణా అంటూ కన్నీరు మున్నీరు అవుతున్నారు.

# రెవిన్యూ వ్యవస్థ చిన్నాభిన్నం

మొదటి పేజీ తరువాయి

నిజాం కాలం నాటి ఐదొందల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ శాఖను ప్రభుత్వం రద్దుపరిచి తహశీల్దార్, సబ్‌ట్రెజరీ కార్యాలయాలుగా ఏర్పాటు చేసింది. పూర్వపు రోజుల్లో గ్రామాల్లో పట్వారీ, పటేళ్ల వ్యవస్థ నడిచింది. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రెవెన్యూ వ్యవస్థను తాలూకాల పరిధి నుండి తొలగించి మండల వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఆనాటి నుండి నేటి వరకు కొనసాగుతున్న తహశీల్దారు కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న విఆర్ఒలను కేసీఆర్ ప్రభుత్వం ఒక్క కలం పోటుతో తొలగించింది. రెండేళ్ల నుంచి వారికి ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లి భద్రత కరవై ఇళ్లకే పరిమితం చేశారు. తహశీల్దార్ కార్యాలయాలవైపు వారు కన్నెత్తి చూడకుండా ఉద్యోగ బాధ్యతల నుంచి ప్రభుత్వం పక్కనపెట్టింది. ఇటీవల కాలంలో వీఆర్వోలు పెద్దఎత్తున ఆందోళనలు, పోరాటాలు, ధర్నాలు సైతం నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. సీఎం కేసీఆర్ చివరి అస్త్రంగా రెవెన్యూ శాఖలో తీసుకోబోమని స్పష్టం చేశారు. కేవలం జీతాలమీదనే ఆధారపడి వీరందరినీ ప్రభుత్వం అర్హతలను బట్టి వివిధ శాఖల్లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే విధుల్లోకి చేరారు. దీంతో వీఆర్వోలు లేని తహశీల్దార్ కార్యాలయాలు బోసిపోతున్నాయి. ప్రధానంగా అవినీతిని అరికట్టాలని లక్ష్యంతో సీఎం కేసీఆర్ వీఆర్వోల వ్యవస్థను సమూలంగా లేకుండా చేశారని ప్రజల్లో భావన నెలకొని ఉంది. ఏది ఏమైనా ఐదొందల ఏళ్ల చరిత్ర ఉన్న రెవెన్యూ వ్యవస్థ లేకుండా పోయింది.

## కేంద్ర మంత్రిని కలిసిన బిఎంఎస్ జాతీయ నాయకులు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని ఢిల్లీలో బిఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జ్, జెబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి మంగళవారం కలిసినట్లు సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు. దేశ వ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 10వేల రూపాయలు తగ్గకుండా బోనస్ చెల్లించాలని, సంబంధిత పరిశ్రమల కోల్ ఇండియా, నైవేలి లిగ్నైట్ కోల్ ఇండియా లిమిటెడ్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యాజమాన్యాలతో మాట్లాడి తగిన ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ కాంట్రాక్టు కార్మికుల పక్షాన న్యాయమైన పోరాటం చేస్తుందని, సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు బిఎంఎస్ కృషిని గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా కొనసాగుతున్న వినాయక నవరాత్రులు

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :** డివిజన్ కేంద్రంలో వినాయక నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. కాగా పట్టణం



లోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి పూజలు నిర్వహించారు. పూజలో భాగంగా మంగళవారం వాసవి దేవాలయంలో వెండి వినాయక విగ్రహానికి రక్తచందనాభిషేకం, అష్టోత్తర శతసువర్ణ పుష్పార్చన, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, పిల్లల పాటల పోటీలు, సాముహిక మంగళహారతి, ఉంజలసేవ, తీర్థప్రసాద కార్యక్రమాన్ని పురోహితులు మారుతి శర్మ వేదమంత్రోచ్చరణాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కోట సుమాన్, ముక్క పవన్, ర్యాగల శ్రీను, వాసవి దేవాలయ అధ్యక్షుడు వెలగందుల తిరుపతి, యువజన సంఘ అధ్యక్షుడు ఎలగందుల అజ య్, యంసాని రాజేంధర్, బండారి మారుతి, చిలమంతుల శివ, చిటిపెల్లి శ్రీనివాస్, చిలమంతుల వినయ్, మహాజన్ సంతోష్, తదితరలు పాల్గొన్నారు.

**మార్కండేయ ఆలయంలో భజన కార్యక్రమం...**

వినాయక నవరాత్రులను పురస్కరించుకుని పట్టణంలోని మార్కండేయ మందిరంలో గణపతి మండపం వద్ద సోమవారం రాత్రి ఘనంగా పద్మశాలి కుల బాంధవులు భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు గణపతి ప్రతిష్ట నుండి నిమజ్జనం వరకు ప్రతిరోజు రాత్రి 9గం.ల నుండి 11గం.ల వరకు గణపతి భక్తీ కీర్తనలతో భజన కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ సంఘ అధ్యక్షుడు ద్యావనపల్లి రాజరాం, భీమనాతి సత్యనారాయణ, బేతు భాస్కర్, బేతు లక్ష్మణ్, రాంపల్లి గణేష్, గుంటుక రాజారాం, నడికట్ల సత్యం, అన్నం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేటు విద్యాసంస్థలను ప్రభుత్వం బలోపేతం చేస్తుంది

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



రాష్ట్రంలోని ప్రవేటు విద్యా సంస్థలను ప్రభుత్వం బలోపేతనికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అంకని భాను అరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఎస్‌పి అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణాలో విద్యాసంస్థలలో కలుషిత ఆహారన్ని పెడుతూ పేద పిల్లల జీవితాలలో ప్రభుత్వం చలగాటమాడుతున్నారని అరోపించారు. భొజనంలో బలిపడి విద్యార్థులు అస్వస్థత 33మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయ్యిందని అన్నారు. అందులో నలుగురి పరిస్దితి విషమమం ఉందని అన్నారు. ప్రవేటు విద్యాసంస్థలను బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు చాకలి రమేష్, లింగంపెల్లి మదుకర్, చందునాయక్, వర్ధవెల్లి స్వామిగౌడ్, అబ్దుల్ నభీ, లక్ష్మి, దేవరాజు, చెక్కపల్లి శ్రీనివాస్, సుధా, మహేందర్, గంగాధర్, నంద్యానాయక్, అన్నల్దాస్ బాను రాజబాబు, కొమురయ్య పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు ఉద్యమాన్ని ఆపలేవు

**- ఎస్ఎఫ్ఐ నాయకులు**

**మంథని - ప్రభాతవార్త**



ఎస్ఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు ఆర్ల సందీప్, సహాయకార్యదర్శి ఎరుల సాగర్ అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను వారు దగ్ధం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభించటానకి వచ్చిన ముఖ్యమంత్రి రాగా ముఖ్యమంత్రిని కలువటానికి ఎస్ఎఫ్ఐ నాయకులు వెలుతుంటే అక్కడున్న పోలీసులు వారిని బలవంతంగా అదుపులోకి తీసుకుని లాఠీచార్జ్ చేసి వారిని అక్రమంగా అరెస్టు చేశారని వారు పేర్కొన్నారు. అక్రమ అరెస్టును పెద్దపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. ఎన్నికల సమయంలో కెజిటు పీజీ ఉచిత విద్య కళాశాలల్లో మధ్యాహ్నం భోజనం అమలు చేస్తామని చెప్పి వాటిని మరిచిపోయాడని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందెల రాజ్‌కుమార్, అజేయ్, బన్ని, కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## భాధిత కుటుంభాలకు పరామర్శ

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



మండలంలోని నందగిరి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ మారంపెల్లి లక్ష్మణ్ తండ్రి రాజయ్య ఆనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జెల స్వామి పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. భాదిత కుటుంభానికి రైస్ బ్యాగ్, రూ. వెయ్యి ఆర్థిక సహాయం అందించారు. గత కొన్ని రోజుల క్రితం రామిడి మైపాల్‌రెడ్డి భార్య మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో కాంగ్రెస్ సీనీయర్ నాయకులు పటేల్ సత్యనారయణ రెడ్డి, రవి, గంగాధర్, ఐతరవేని కొమురయ్య తదిరులు ఉన్నారు.

## ఆసరా పెన్షన్లతో ప్రభుత్వం చేయూత

**- బిట్టుపల్లి సర్పంచ్ సదానందం**

**మంథని రూరల్ - ప్రభాతవార్త**



ఆసరా పెన్షన్లతో వృద్దులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఈ పెన్షన్ పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని బిట్టుపల్లి గ్రామ సర్పంచ్ పోగుల సదానందం అన్నారు. మంగళవారం గ్రామంలో నూతనంగా మంజూరు అయిన ఆసరా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి 26నూతంగా ఆసరా పెన్షన్లు మంజూరైయ్యాయని ఇంకా అర్హులైన వారికి పెన్షన్ రాకుంటేవారికి త్వరలో మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుమార్, వార్డుసభ్యులు మంతని స్నేహ సతీష్, ఏదండ్ల సుమలత సది, కాసు ధర్మరాజ్, పంచాయితీ కార్యదర్శి బాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీచౌక్ వినాయకుని వద్ద మహిళల సాముహిక మంగళహారతులు

**మంథని - ప్రభాతవార్త**

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మంథని పట్టణంలోని గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద మంగళవారం మహిళలు సాముహికంగా విష్ణు సహస్రనామాలతోపాటు విఘ్నేశ్వరునికి సాముహిక మంగళహారతులు అందించారు. ఏకదశి సందర్బంగా వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహిళా భక్తుల ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో రేపాల ఉమతో పాటు గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**కోనరావుపేట, ప్రభాతవార్త**



కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన ఎక్కల్‌దేవి పర్శరాములు(41) అనే వ్యక్తి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. పర్శరాములు తొమ్మిది నెలల క్రితం తన కూతురు వివాహం చేసేందుకు తెలిసిన వారి వద్ద రూ. లక్షల వరకు అప్పు చేశాడు. ఆ పైసలతో కూతురు వివాహం జరిపించాడు. కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేకునే పర్శరాములు అంత అప్పు తీర్చలేనని బెంగ పెట్టుకున్నాడు. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక తీవ్ర మనస్థపానికి లోనై సోమవారం రాత్రి బీడి కట్ట తెచ్చుకుంటానని ఇంట్లో చేప్పి బయటకు వెళ్లాడు. అర్ధరాత్రి గడిచినప్పటికి ఇంటికి తిరిగి రాని పర్శరాములు కోసం కుటుంబ సభ్యులు అందోళనకు గురై వెతికారు. గ్రామ శివారులో గల మూలవాగు పాటిమీద హనుమాండ్ల గుడి సమీపంలోని మోతుకు చెట్టుకు లుంగీతో ఊరేసుకోని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపాడు.

## పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలి

**డిఎల్‌పివో కనుకదుర్గ**

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలని డిఎల్‌పివో కనకదుర్గ పెర్కొన్నారు. మండలంలోని పెగడపల్లి, ఏడూమోటలపల్లి, రాంబద్రునిపల్లి, ఎల్లాపూర్ తదితర గ్రామాల్లో పారిశుధ్య పనులను మంగళవారం పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో డిఎల్‌పివో మాట్లాడుతూ వర్షాల వల్ల అన్ని పంచాయతీల్లో నీరు నిలవడంతో చెత్త పేరుకపోయిందని, చెత్త తొలగించాలని, మురికి కాలువలను శుభ్రం చేయాలని సూచించారు. వర్షకాంలో ఎక్కువ సీజన్ వ్యాదులు వచ్చే అవకాశాలు ఉంటాయని రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పలు గ్రామా పంచాయతీలలో పారిశుధ్య పనులు పరిశీలించి పలు చూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేంధర్, సర్పంచ్‌లు మేరుగు శ్రీనివాస్, ఇస్లావత్ రవినాయక్, కోరుకంటి రాజేశ్వర్ రావు, ముద్దం అంజమ్మ మల్లేశం, ఉప సర్పంచ్‌లు, వార్డు మెబర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిభిరంకు విశేష స్పందన

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



పట్టణంలోని విద్యానగర్‌లో మెడికవర్ హాస్పిటల్ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిభిరంను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక క్షేత్రమైన సిరిసిల్లలో మెడికవర్ హాస్పిటల్ వైద్య సేవలు అందించడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. ఈ లాంటి శిభిరాలు కార్మిక క్షేత్రంలో సేవాలు అందించాలని వైద్యులకు సూచించారు. బిపి, షుగర్ వంటి పరిక్షలు నిర్వహించి వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ఉపాధ్యాక్షుడు కొమిరే సంజీవ్, మాజి వైస్ చైర్మన్ భూమయ్య, గోషిక శ్రీనివాస్, ఈశ్వరి, సామల దేవదాస్, వంకాలయల కార్తిక్, శ్రీకాంత్, జిందం దాసు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ రోజు స్వచ్ఛ గురుకులం

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో వారం రోజుల పాటూ జరిగే స్వచ్ఛ గురుకులం కార్యక్రమం రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా కార్యక్రమాన్ని కొనసాగించారు. కళాశాలలోని పరిసరాలను, వసతి గదులను, ల్యాబులను శుభ్రపరిచారు. అనంతరం చైర్మెన్ లావణ్య మాట్లాడుతూ ఉమెన్స్ డిగ్రీ గురుకుల కళాశాల్లో స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా కళాశాలను పరిశుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా ఉండటం ప్రతి ఒక్క విద్యార్థి బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ గోలి శ్రీలత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

*కోరుట్ల, ప్రభాతవార్త*



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు ఆలయాల్లో, వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు, పలు కార్యక్ర మాలు కొనసాగుతున్నాయి. పట్టణం లోని శ్రీఅయ్యప్ప ఆలయంలో శ్రీకన్నెమూల గణపతి ఆలయంలో మూల విరాట్టు, ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆలయంలో శ్రీగణపతి హవనం చేశారు. అలాగే పట్టణంలోని హిందూసేన, భీమునిదుబ్బ యూత్‌ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వినయ్‌శర్మ, గౌతమ్‌శర్మ, త్రిపాఠి శర్మలు, ఆయా మండపాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

**- అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు కూర అంజిరెడ్డి, ఎస్ఐ లక్ష్మారెడ్డి**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండల కేంద్రంలో రెడ్డి సంఘం, డిఎక్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకులను రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు కూర అంజిరెడ్డి, ఎస్ఐ లక్ష్మారెడ్డిలు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, ఎస్ఐ లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం కార్యదర్శి కృష్ణారెడ్డి, రెడ్డి సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు ఆసాని లావణ్య,గ్రామ అధ్యక్షులు ఎడమల బాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు ఆసాని శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, కస్తూరి తిరుపతిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, పూర్ణచందర్‌రెడ్డి, కడారి నవీన్‌రెడ్డి, ఆసాని ప్రణయ్‌రెడ్డి, ఎడమల అఖిల్‌రెడ్డి, రెడ్డి కులస్తులు, డిఎక్స్ యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధ్యాపకుడిగా అబ్రారూల్ బకీ

*కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:*

శాతవాహన విశ్వవిద్యాలయంలో ఉర్దూ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ అబ్రారూల్ బకీ ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డు సాధించారు. ఈ సంధర్భంగా శాతవాహన యూనివర్సిటీలో ఆయనను వైస్ చాన్సలర్ సంకశాల మల్లేష్ సన్మానించారు. అధ్యాపకులు శ్రద్దతో పరిశోధనలు కొనసాగించి యూనివర్సిటీకి బహుమతులు, కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ వరప్రసాద్, ఓఎస్‌డి వన్నాల రమేష్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రంగప్రసాద్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, ఉర్దూ విభాగాధిపతి డాక్టర్ జాఫర్ జరీ తదితరులున్నారు.

# కోరుట్ల బంద్ సంపూర్ణం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



భాగ్యనగర్ గోషామాల్ ఎమె ల్యే రాజాసింగ్‌ను అక్రమంగా పీడీ ఆక్ట్ పెట్టి జైలుకు పంపినందుకు నిరసనగా కోరుట్ల హిందూ ఐక్యవేదిక పిలుపు నివ్వగా, పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలు తెరుకపోవడతో బంద్ సంపూర్ణ మైంది. హిందూ దేవుళ్లను అనుమానించే రకంగా కామెడీ షో నిర్వహించిన మున్వవర్ ఫారుఖీని అరెస్ట్ చేయకుండా ఎమె ల్యే రాజాసింగ్‌ను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్య్కమంలో నాయకులు సత్యం, రాజు, శంకర్, సంజీవ్, మహేష్, నరేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

**అరెస్ట్‌లు సరికాదు**

రాజాసింగ్ అరెస్ట్ నిరసనగా కోరుట్ల పట్టణంలో హిందూ ఐక్యవేదిక ఇచ్చిన బంద్‌కు బీజేపీ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని బీజేపీ నాయ కులు అన్నారు. కోరుట్ల బంద్‌కు పిలుపు నివ్వడంతో కోరుట్ల పోలీసులు బీజేపీ ఉదయం అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌లకు తరలించడం సరికాదన్నారు. రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ

## ఒక గొప్ప మార్పుకు శ్రీకారం వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులు

*కోరుట్ల, ప్రభాతవార్త*



ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఒక గొప్ప మార్పుకు శ్రీకారం అనే పేరుతో ఆర్టీసీ ఉద్యోగులందరికీ శిక్షణ తరగతులు చేపట్టారు. కోరుట్ల డిపోలోని ఆర్టీసీ ఉద్యోగులకు సైకాలజిస్ట్ నవీన్, మోటివేషనల్ స్పీకర్ చంద్రశేఖర్‌లచే శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మీ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులలో ఉన్న పని ఒత్తిడిని ఏలా తగ్గించుకోవడం, ప్రయాణీకులతో మర్యాదగా మెదలడం, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచకోవడం వంటి అంశాలపై శిక్షణ ఇవ ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిపి సింగ్, తిరుపతి, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్లపల్లి పోషణ మాసం

*తిమ్మాపూర్,ప్రభాతవార్త :*



మండలంలోని పర్లపల్లి గ్రామంలో సర్పంచ్ మాదాడి భారతి ఆధ్వర్యంలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా ఈ నెల1 నుంచి 30వ తేదీ వరకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పర్లపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోషణ,పోషకాహారం, రక్తహీనత, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై మహిళలకు తల్లులకు కిశోరబాలికలకు అవగాహన కల్పించారు. అనంతరం పర్లపల్లి ఐఐఐ కేంద్రం గ్రోత్ మానిటరింగ్ డే నిర్వహించి బరువు తక్కువ పిల్లలకు ఎత్తు, బరువు, జబ్బ చుట్టుకొలత పర్యవేక్షించారు. సమతుల్య ఆహారం గురించి అవగాహన కల్పించారు. తర్వాత అన్నప్రాసన కార్యక్రమం, పోషణ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పద్మావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, ఏపీఎం ఉష తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## జూటా పార్టీ బీజేపీ

**-అహంకారంతో అబద్దాల ప్రచారం**

**-టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల**

*తిమ్మాపూర్,ప్రభాతవార్త :*

బీజేపీ అంటే భారతీయ జూటా పార్టీ అని కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీనేతలకు అహంకారం తలకెక్కి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ విమర్శించారు. ఎల్ఎండీ కాలనీ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బీజేపీ చేపట్టిన యాత్ర ప్రజా గోస యాత్ర కాదని, బీజేపీ పార్టీ గోస, వృధా ప్రయాస యాత్ర అని అన్నారు. మానకొండూరు నియోజకవర్గంలో ఉనికే లేని ఆ పార్టీకి ఏ ఎన్నికల్లోనూ డిపాజిట్ రాదన్నారు. నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాని ఎంపీ, కనీసం ప్రజలకు ముఖం కూడా చూపడం లేదని విమర్శించారు. ఒక యూనిట్గా తీసుకుని అభివృద్ధి చేందిన నియోజకవర్గాలలో ఒకటిగా నిలిపిన డాక్టర్ రసమయి బాలకిషన్ గురించి మాట్లాడే అర్హత బీజేపీ నాయకులకు లేదన్నారు. తప్పుడు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. డాక్టర్ రసమయి బాలకిషన్ నియోజకవర్గానికి శాశ్వత ఎమ్మెల్యే అని అన్నారు. బీజేపీకి దమ్ముంటే మానకొండూర్ లో ఆపార్టీ అభ్యర్థి డిపాజిట్ తెచ్చుకోవాలని సూచించారు.

## గణపతి మండపంలో సునిల్ రెడ్డి పూజలు

*రామగిరి-ప్రభాతవార్త*



రామగిరి మండలంలో సెంటినరీకాలనీలోని కాలని వాసులు ఏర్పాటు చేసిన గణపతి మండపంలో మంగళవారం బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునిల్ రెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలో సెంటినరీకాలనీ జోన్ 2లోని ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం ప్రత్యేక పూజలను నిర్వహంచారు. అనతరం మండప కమీటి నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గోన్న ఆయన భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఆయన వేంట నాయకులు మూల్మురి శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఏఎల్‌పి మేనేజర్ బదిలీ

**నూతన మేనేజర్‌గా తిరుపతి,శ్రీధర్లు**

*రామగిరి-ప్రభాతవార్త*




అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజేక్టులో మేనేజర్‌గా పని చేస్తున్న బి.బ్రహ్మాజీ రావు మంగళవారం కొత్త గూడెం నుంచి చేప్పట్టిన బదిలీల్లో ఎస్ఆర్‌పికి బదిలీ అయ్యారు. కాగా ఇక్కడికి తిరుపతి ఆపరేషన్ మేనేజర్‌గా, అలాగే శ్రీధర్ మేనేజర్‌లుగా రానున్నారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను కొత్తగూడెం కార్యలయం నుంచి విడుదలయ్యావి. వీరు త్వరలో విధుల్లో చేరనున్నారు.

## గురుకుల బాలికల పాఠశాలలో స్వచ్ఛ కార్యక్రమం

*చొప్పదండి ప్రభాతవార్త:*



స్వచ్ఛ గురుకుల్ వారోత్సవాల సందర్భంగా రెండవ రోజు చొప్పదండి మండలంలోని తెలంగాణ సోషల్ వేల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల నందు స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి చిలుక రవీందర్ ముఖ్య అతిథిగా గురుకుల పాఠశాలయందు జరుగుతున్న స్వచ్ఛ గురుకుల కార్యక్రమాన్ని పరిశీలించారు. పాఠశాలల వారు అమలు పరుస్తున్న స్వచ్ఛ కార్యక్రమాలను పరిసరాలను పాఠశాల వ్యక్తిగత పరిశుభ్రత దినం సందర్భంగా ప్రతిఒక్కరు తమ పరిసరాలను పాటిస్తున్నందుకు వారిని అభినందించారు. అనంతరం పాఠశాల పరిసరాలను బోధన పద్దతులను హరితహారాన్ని స్కూల్ ఆట స్థలాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వాతి, పెరెంట్స్ కమిటి చైర్మెన్ శేఖర్, ఉపాధ్యాయుని విద్యార్థిని తదితరులు పాల్గోన్నారు.

# జిల్లా స్థాయిలో బహుమతి అందుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, కళాశాల విద్యాశాఖ కమీషనర్ అనుబంధంతో జరిగిన సాంస్కృతిక పోటీలలో భాగంగా వ్యాసరచన, పెయింటింగ్, వీడియో మేకింగ్ తదితర పోటీలను నిర్వహించగా ఇట్టి పోటీలలో మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బికాం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బొల్లం పావని తృతీయ బహుమతి అందుకోగా కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో బొల్లం పావనికి కళాశ్శాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ సర్టిఫికేట్‌తో పాటు ప్రభుత్వం అందజేసిన మెడల్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ



ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, కళాశాల విద్యాశాఖ కమీషనర్ అనుబంధంతో సంయుక్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశ్శాల విద్యార్థిని బొల్లం పావనికి జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి రావడం అభినందనీయమని ప్రశంసించారు. భవి ష్యత్‌లో ఇలాంటి మరెన్నో ప్రశంసా పత్రాలను అనేక అవార్డులను పావని అందుకోవాలని కోరారు. కాగా విద్యార్థిని పావనిని కళాశాల భోదన సిబ్బంది, భోదనేతర సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు బిల్ల రాజేంధర్, మనో జ్‌కుమార్, మధుబాబు, అంజయ్య, గట్టయ్య, అన్వేష్, సతీష్, బాబు, లక్ష్మ నారాయణ, విద్యార్థులు శివకుమారి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లి ఉప సర్పంచ్‌గా పోషిని సత్యనారాయణ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ ఉప సర్పంచ్‌గా పోషిని సత్యనారాయణ ఎన్నిక య్యారు. మడిపల్లి గ్రామ పంచా యితీ పాలకవర్గం ఉప సర్పంచ్‌గా ఉన్న రామిడి మల్లారెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టి తొలగించగా అప్పటి నుండి ఉప సర్పంచ్ స్థానం ఖాళీగా ఉంది. మంగళవారం నూతన ఉప సర్పంచ్‌ని గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎంపిడివో సతీష్ కుమార్ గ్రామ సర్పంచ్ మూగల పరుశురాములు, వార్డు సభ్యుల సమక్షంలో నూతన ఉప సర్పంచ్‌గా పోశిని సత్యనారాయణను ఎన్నుకున్నారు. నూతన ఉప సర్పంచ్‌గా ఎన్నికైన సత్యనారాయణను పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు శాలువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూగల పరుశురాములు, ఎంపిడివో సతీష్ కుమార్, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, కనపర్తి లింగారావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం దోపిడి....? నియంత్రణ కరువు

**- కూరగాయాల ధరలు అదుపు చేయాలి**

**- మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని కోరపల్లి రోడ్డు నుండి పాత వ్యవసాయ మార్కెట్ రైతు బజార్‌లోకి కూరగాయాల మార్కెట్‌ను తరలించగా అక్కడ కూరగాయాలు అమ్ముతున్న వ్యాపారులు తమ ఇష్టారీతిలో కూరగాయాల ధరలను పెంచి వినియోదారులు ప్రజలను దోపిడి చేస్తున్నారని 6వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ ఆరోపించారు. కూరగాయాల మార్కెట్‌ను తరలించి చేతులు దులుపుకున్న అధికారులు, నాయకులు ధరలను పెంచి వినియోగదారులను దోపిడి చేస్తున్న పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. కూరగాయాల మార్కెట్‌ను తరలించామని, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం కాదు... కమీషనర్ సారు... కూరగాయాల మార్కెట్‌లో అధిక ధరలతో కూరగాయాల వ్యాపారులు ప్రజలను దోచుకుంటున్నారని, వెంటనే కమీషనర్ స్పందించి కూరగాయాల ధరలను నియంత్రించాలని, కూరగాయాల ధరల పట్టిక ఏర్పాటు చేయాలని, పట్టణ ప్రజలకు కూరగాయాల విషయంలో న్యాయం చేయాలని, లేని యెడల ఎత్తున ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ధరలను అదుపు చేసి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

మానకొండూర్,ప్రభాతవార్త :

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని కరీంనగర్ సుడా చైర్మన్, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామానికి చెందిన రావుల విద్యాసాగర్ రూ.60వేలు, కాల్వ లక్ష్మి 19వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేసిన చెక్కులను సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్ళపెల్లి శేకర్‌గౌడ్, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు కనుకుట్ల నరేష్ పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయండి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా అద్యక్షులు గజ్జల శ్రీకాంత్**

చొప్పదండి ప్రభాతవార్త:



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చొప్పదండి మండల కమిటి ఆద్వర్యంలో ఎస్ఎఫ్ఐ నాలుగో రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అద్యక్షులు గజ్జల శ్రీకాంత్ మాట్లాడుతూ 2022 సెప్టెంబర్ 14,15,16 తేదిలలో మొదటిసారిగా ఉద్యమాల పురటిగడ్డ అయిన కరీంనగర్‌జిల్లాలో నిర్వహించబోతున్నామని దీనిని జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులను మేదావులను పిలుపునిచ్చారు. ఈ మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులు మేదావులు ప్రతి ఒక్కరు ఆర్థిక సహకారాలు అందించి జయప్రదం మీ వంతు కృషి చేయాలని కోరుతన్నామని అన్నారు.

## గణనాధునికి సుడా చైర్మన్ జీవీఆర్ ప్రత్యేక పూజలు

మానకొండూర్,ప్రభాతవార్త :



మానకొండూర్ మండల కేంద్రం లోని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని పలు వాడల్లో ప్రతిష్ఠించిన గణేష్ మండపాల ను కరీంనగర్ కూడా చైర్మన్, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు మంగళవారం చేపట్టారు. జెడ్పీటీసీ తాళ్ళపల్లి శేఖర్‌గౌడ్, గ్రామ సర్పంచ్ రొడ్డ పృధ్వీరాజ్, ఉప సర్పంచ్ నెల్లి మురళి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు నెల్లి శంకర్, కొట్టె నరేష్, పిట్టల మధు, ఉండింటి శ్యామ్సన్, బోడ రాజశేఖర్, దండుబోయిన శేఖర్, గుర్రం కిరణ్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, కొమ్ము రవి, బొజ్జ చంద్రయ్య, ఇస్కుల్ల ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..**

మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సూడా చైర్మన్ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కంచర్లలో కుంకుమ పూజలు

వీర్నపల్లి, ప్రభాతవార్త:

వీర్నపల్లి మండలంలోని కంచర్ల ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని పూజించారు. అనంతరం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు. అనంతరం గ్రామస్థుల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చాట్ల రాజు, రాకేష్, శ్రీకాంత్, భరత్, అరవింద్, భరత్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో పోషకాహార వారోత్సవాలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:




కరీంనగర్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హెల్త్‌క్లబ్, జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం విభాగాలు సంయుక్తంగా మంగళవారం పోషకాహార దినోత్సవాన్ని నిర్వహించారు. పోషకాహార వారోత్సవాల్లో భాగంగా వివిధ ఆకుకూరలు, సిరిధాన్యాలు, పప్పుదినుసులు, పండ్లు, కూరగాయలు, ముడి బియ్యం, బెల్లం, కర్జూరాలు, మొలకులు, పల్లీ పట్టీలు ప్రదర్శించి వాటి పోషక విలువలు వివరించి విధ్యార్థినులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలక్ష్మి, హెల్త్‌క్లబ్ కన్వీనర్ జ్యోతిర్మయి, జంతుశాస్త్ర ఇంచార్జి శ్వేత, వృక్షశాస్త్ర ఇంచార్జి సునిత, హెల్త్‌క్లబ్ సభ్యులు శ్రీధర్‌రావు, సంగీతారాణి, సుజాత, సునిత, చంద్రశేఖర్, తదితరులున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన సిరుపురం వెంకటేశం జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు పొందిన సందర్భంగా ఎంపీపీ తోట నారాయణ సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం గ్రామానికి గర్వకారణమని కొనియాడారు. ఉత్తమ అవార్డు పొందిన సిరుపురం వెంకటేశం మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులు కల్పన, పచ్చదనాన్ని పెంపోందించడం, పదవ తరగతి 100 శాతం ఉత్తీర్ణత, పాఠశాలో శుద్ధజాలం, మరుగుదొడ్లు నిర్మించడంలో అవార్డును అందుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారదలింగారెడ్డి, కార్యదర్శి నరేష్, వార్డుసభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికి ఆసరా పెన్షన్లు అందజేయాలి

**-కాంగ్రెస్ నాయకుడు మహేంధర్‌రెడ్డి**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేసి అందజేయాలని కాంగ్రెస్ నాయకుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆసరా పెన్షన్లు మంజూరు చేశామని చెబుతున్న ప్రభుత్వం దాదాపు 35వేల అసరా పెన్షన్లు తిరస్కరించింది గత నాలుగు సం.ల క్రితం దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే నేడు పెన్షన్లు మంజూరు చేశారాన్నారు. సిఎం చెప్పిన విధంగా 57సం.లు నిండిన వృద్ధులకు పెన్షన్లు మంజూరు కావడం లేదని తక్షణమే వారికి కూడా పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే కాలంలో ప్రజలే టిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెబుతారాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కా ంగ్రెస్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,, నాయకుడు మారు శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## విఆర్ఎల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పూర్తి మద్దతు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



సమస్యల పరిష్కా రించాలని కోరుతూ విఆర్ఎ ఐక్య వేదిక పిలుపు మేరకు మెట్‌పల్లి డివిజన్ మండలంలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మూడు మండలాల విఆర్ఎలు మెట్‌పల్లి డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గత 440రోజులుగా దీక్ష నిర్వహిస్తున్నారు. ఇట్టి దీక్ష శిబిరాన్ని కాంగ్రెస్ టిపిసిసి అధ్యక్షుడు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం సందర్శించి కాంగ్రెస్ పార్టీ తరుపున పూర్తి మద్దతు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయబద్ధమైన విఆర్ఎల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేసి వారి ప్రమోషన్లు కల్పించాలని, 55సం.లు నిండిన, పై బడిన వారి కుటుంబాలకు వారసత్వ ఉద్యోగాలు తకల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మారు శ్రీనివాస్‌రెడ్డి, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై రాజవర్ధన్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



గణేష్ నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలని స్థాని క ఎస్సై రాజవర్ధన్ తెలిపారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఉత్స వ కమిటీ సభ్యులకు ఆయా శాఖల అధికారులకు మత పెద్దలకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన కార్యక్రమంలో డీజేలు పెట్టరాదని,మద్యం సేవించి వెలరాదని, సోషల్ మీడియాలో పుకార్లు పెట్టవద్దని ఆయన తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీస్‌స్టేషన్ అధికారులకు తెలియజేయాలని వారు తెలిపారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనుపమ వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విషజ్వరాలతో ఇద్దరు మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :





ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో మంగళవారం విషజ్వరాలతో ఇద్దరు మృతి చెందారు. ధూళికట్ట గ్రామానికి చెందిన ఇరుగురాల రాజు 34 గోదావరిఖనిలో నివాసం ఉంటు న్నాడు. గత కొంతకాలంగా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎర్ర శ్రీనివాస్ 34 కి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఒకేరోజు గ్రామంలో ఇద్దరు మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి.

## 24, 25న కరీంనగర్‌లో రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:



కరీంనగర్ ఉమ్మడి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ సహకారంతో తెలంగాణ రాష్ట్ర స్థాయి రోడ్ సైక్లింగ్ పోటీలను సెప్టెంబర్ 24, 25 తేదీల్లో కరీంనగర్‌లో నిర్వహిస్తున్నామని రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.మల్లారెడ్డి, జిల్లా చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కెప్టెన్ మధుసూధన్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం జిల్లా బాద్యులతో కలిసి స్థానిక అల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సన్నాహక సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సైక్లింగ్ పోటీలతో పాటు రాష్ట్ర స్థాయి జట్టు ఎంపిక కూడా ఉంటుందని ప్రకటించారు. అక్టోబర్ చివరి వారంలో జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలను నిర్వహించడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, కార్యదర్శి తుమ్మల రమేష్‌రెడ్డి, జిల్లా జూడో అసోసియేషన్ కార్యదర్శి దత్తాత్రేయ తదితరులున్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా కాసాటి మల్లయ్య

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



జాతీయ ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్క రించుకొని తెలంగాణా ప్రభుత్వము ప్రతీ సంవ త్సరము సెప్టెంబర్ 5న సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవించే కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా జెడ్‌పిహెచ్‌ఎస్ నుండి కాసాటి మల్లయ్య (తెలుగు పండిట్) ఎన్నికై మంత్రి గంగుల కమలాకర్, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, డిఈఓ వి.జనార్ధన్‌రావు, జెడ్‌పి చైర్పర్స న్ కనుమల్ల విజయ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.

## గణేష్ శోభయాత్రలో డీజేలకు అనుమతి లేదు

### నిబంధనలను పాటించక పోతే కఠిన చర్యలు తప్పవు

### జూలపల్లి ఎస్సై ఏ.వెంకటకృష్ణ

ఎలిగేడు,ప్రభాతవార్త :



గణేష్ నిమజ్జన శోభాయాత్రలో డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని నిమజ్జన ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని జూలపల్లి ఎస్సై ఏ.వెంకటకృష్ణ అన్నారు. మంగళవారం జూలపల్లి పోలీస్ స్టేషన్లో గణేష్ మండపాల నిర్వాహకులతో మత పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడుతూ వినాయక ఉత్స వాల్లో అవాంఛనీయ సంఘటనలు ఘర్షణలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్ల నమ్మకుండా మతసామరస్యాన్ని పాటిస్తూ ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని కోరారు.శాంతి భద్రతలకు వివాదం కల్పిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## డయల్ 100కి వెంటనే స్పందించాలి

### అడిషనల్ డిసిపి చంద్రమోహన్

కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:



బ్లూకోల్ట్స్, పెట్రోల్‌కార్ విభాగాలకు చెందిన పోలీసులు డయల్ 100 ద్వారా వచ్చిన ఫిర్యా దులపై సత్వరం స్పంది ంస్తూ వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అడిషనల్ డిసిపి చంద్రమోహన్ అన్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ విభాగాలకు చెందిన పోలీసులకు మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రద్దీ అధికంగా ఉండే సమయాల్లో నేరాల నియంత్రణ కోసం విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని చెప్పారు. పాత నేరస్తులు ఇళ్లలో ఉంటున్నారా లేదా తనిఖీ చేయాలని చెప్పారు. నేరాలు జరిగేందుకు ఆస్కారమున్న ప్రాంతాల్లో గస్తీని ముమ్మరంగా నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను సందర్శించడంతో పాటు సదరు ప్రమాదాలు జరగానికి గల కారణాలను పరిశీలించాలని తెలిపారు. ప్రమాదాలు జరిగిన సంధర్భాల్లో క్షతగాత్రులను మెరుగైన వైద్య సౌకర్యం కోసం ఆస్పత్రులకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి కాశయ్య తదితరులున్నారు.

## మిషన్ భగీరథ గుంతలతో వాహనదారులకు ఇబ్బందులు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో రోడ్డుకు అతి సమీపంలో మిషన్ భగీరథ గుంతలను తవ్వి నిర్లక్ష్యంగా వదిలి వేయడంతో రోడ్డుపై నుండి వెళ్ళే వాహనదారులు ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు పక్కకు వెళ్ళే క్రమంలో భగీరథ గుంతలో పడుతున్నారని స్థానికులు ప్రభాతవార్తతో అంటున్నారు. మంగళవారం రోజున హుస్నాబాద్‌కు వెళుతున్న ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి మిషన్ భగీరథ గుంతలో పడి తీవ్ర గాయాలైనట్లు బైరీ శ్రీనివాస్ అనే గ్రామస్థుడు తెలిపాడు. గాయాలైన బాదితుల వాహనం సైతం తమ ఇంటి వద్ద ఉంచి హాస్పిటల్‌కు వెళ్ళినట్లు తెలిపాడు. ఒకే రోజు రెండు ప్రమాదాలు జరిగినట్లు, ఇట్టి గుంతలు పూడ్చకపోవడం వలన గత నెల రోజుల నుండి ఇబ్బందులు పడుతున్నామని, సర్పంచ్‌కు, పంచాయితీ కార్యదర్శికి ఎన్ని సార్లు చెప్పినప్పటికి గుంతలు పూడ్చటం లేదంటూ ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నాడు. ఇక చిగురుమామిడి మండల కేంద్రంలోని శివాలయం వద్ద, లంబాడిపల్లి గ్రామానికి వెళ్ళే క్రాసింగ్ వద్ద కూడా నిత్య, నిరంతర భగీరథ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు.

## బస్సుకోసం రోడెక్కిన విద్యార్థులు

వీర్నపల్లి, ప్రభాతవార్త:



ఊరికి లోనికి బస్సు రావాలంటూ విద్యార్థులు ఆందోళనకు దిగిన ఘటన వీర్నపల్లి మండలం కంచర్లలో మంగళవారం చోటుచేసుకుంది. ఆర్టీసీ సిబ్బంది తీరును వ్యతిరేఖిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లారెడ్డిపేట మరిమడ్ల రహదారిపై బైఠాయించారు. అధికారులు, ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలతో హోరెత్తించారు. వర్షాకాలం నుంచి ఊరిలోపలికి ఆర్టీసీ బస్సు రావడం లేదంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్‌కుమార్ ఆరోపించారు. పాక్షికంగా డెబ్బతిన్న వంతెనను కారణంగా చెపుతూ సిబ్బంది బస్సును తీసుకురావడం లేదన్నారు. దీంతో రెండు కిలోమీటర్‌లకు పైగా విద్యార్థులు నడుస్తూ బస్సుకోసం వస్తున్నారని తెలిపారు. ఎళ్ల క్రితం మంజూరైన వంతెన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. విష్ణువర్ధన్, భూమరాజు, ప్రసాద్, మధుకర్, క్రాంతి, మనోభిషేక్, జాషువా, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా నిమజ్జనాన్ని జరుపుకోవాలి

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వినాయక నిమజ్జన వేడుకలను కులమత విభేదాలు లేకుండా శాంతి యుత వాతావ రణంలో జరుపు కోవాలని ఎమ్మార్వో తఫజుల్ హుస్సేన్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో ఉత్స వ కమిటీ సభ్యు లతో మంగళవారం సమావేశ మయ్యారు, నిమజ్జన వేడుకల్లో పాటించాలన్సి న జాగ్రత్తలు, నిబంధనలు వివరించారు. అనంతరం వీర్నపల్లి వెంకట్రాయిని చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, ఎంపీవో నరేష్, ఎస్సై గూడ అపూర్వ, సర్పంచి దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా పొట్లాలు పట్టివేత

వీర్నపల్లి, ప్రభాతవార్త:

అక్రమంగా తరలిస్తున్న నిషేదిత గుడుంబాను పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. వీర్నపల్లి మండలం జవహార్‌లాల్ నాయక్‌తండాకు



చెందిన భూక్య రవి అటవీప్రాంతం గుండా గుడుంబా రవాణా చేస్తున్నాడని చెప్పారు. నిమ్మపల్లి శివారులో సారా పొట్లాలతో వెళుతున్న అతన్ని పట్టుకున్నామన్నారు. పట్టుబడిన నాటుసారాయి పొట్లాలతోపాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని ఎల్లారెడ్డిపేటకు తరలించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

## రేషన్ డీలర్స్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాలలో ఖాళీగా ఉన్న చౌకధరల దుకాణాలను నిర్వహించుటకు డీలర్ల నియా మకానికి ధరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్లు మండల తహసీల్దార్ టి.మాధవి తెలిపారు. మండలంలోని టేకుర్తి, మర్రివానిపల్లి, మల్లన్నపల్లి (రాచపల్లి), గడ్డివానిపల్లి (టేకుర్తి), భోగంపాడు (మర్రివానిపల్లి), వాగోడ్డురామన్నపల్లి (మల్యాల) గ్రామాలలో డీలర్ల నియామకం చేపట్ట బడుతుందని, కావున ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 6వ తేదీ నుండి 21వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకొవలిన్స ందిగా కోరుచున్నారు. దరఖాస్తు చేసుకోదలచిన అభ్యర్థులు పదవ తరగతి (ఆపైన) ఉత్తీర్ణులై ఉండాలని, ఆగ్రామ పరిధియందు నివాసియై ఉండాలని, వయసు 18 నుండి 40 సంవత్స రాల లోపు ఉండాలని, వారిపై ఎలాంటి క్రమినల్ కేసులు ఉండరాదని, ఏదైనా లాభదాయకమైన ప్రభుత్వ పదవి హోదాలో ఉండరాదని తెలిపారు. నియాయకానికి సంబంధించిన వ్రాత పరీక్షను ఈనెల 27న ఉదయం 11 గంటలకు నిర్వహించబడుతుందని, పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 23 నుండి ఇస్తామని, వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి 30న ఆర్‌డీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

## ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- వేములవాడ ఏరియా ఆసుపత్రి వైద్యాధికారి మహేష్‌రావు**

చందుర్తి, (ప్రభాతవార్త) :



ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ ఏరియా ఆసుత్రి వైద్యాధికారి రేగులపాటి మహేష్‌రావు అన్నారు. చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాతా శిశు సంరక్షణ, సీజనల్ వ్యాధులు, టీబీ, బీపీ, షుగర్ ఎన్‌సిడి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మహేష్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చందుర్తి, రుద్రంగి మండల ప్రజలు వేములవాడ ఏరియా ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏరియా ఆసుపత్రిలో ప్రసూతి సేవలు, ఎముకల వ్యాధి నిపుణులు, పిల్లల వ్యాధి నిపుణులు, కంటి, చెవి డాక్టర్ జనరల్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. చందుర్తి ప్రభుత్వాసుపత్రిలో జోగాపూర్ గ్రామానికి చెందిన మిర్యాల రేణుక సోమవారం సాధారణ ప్రసవం కాగా కేసీఆర్ కిట్ అందించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ప్రభుత్వ వైద్యాధికారి మసూద్ అహ్మద్, అనిల్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యూత్ ఫర్ సేవా భరోసా ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ

మానకొండూర్,(ప్రభాతవార్త) :



మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూత్ ఫర్ సేవా, భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బ్యాగ్ లు, నోట్ బుక్స్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు అకినపల్లి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ పేద విద్యార్థుల కు యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బ్యాగులు, బుక్స్, జామెట్రీ బాక్స్ లను ప్రతి యేటా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు జ్యోతి మాట్లాడుతూ పేద పిల్లలకు అండగా నిలుస్తున్న సేవ సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, పద్మారాణి, ఫిజికల్ డైరెక్టర్ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ను ఢీ కొట్టిన లారీ..వ్యక్తికి తీవ్ర గాయాలు

మానకొండూర్,(ప్రభాతవార్త) :



మండలంలోని గట్టు దుద్దెనపల్లి గ్రామంలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారి పై బైకును లారీ ఢీకొనడంతో బోయిని అశోక్ కు తీవ్ర గాయాలైనట్లు స్థానిక పోలీసులు మంగళవారం తెలిపారు. సీఐ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన బోయిని అశోక్ అనే వ్యక్తి తన బైక్ పై మొలంగూర్ నుండి కరీంనగర్ వరకు వెళ్తుండగా, కరీంనగర్ నుండి వరంగల్ వైపు వస్తున్న లారీ గట్టుదుద్దెనపల్లి గ్రామ నూజివీడు సీడ్స్ వద్ద బైకు లారీ ఎదురుగా ఢీకొనడంతో అశోక్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108వాహనం ద్వారా అశోక్ ను కరీంనగర్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. బాధితుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ రాజ్ కుమార్ తెలిపారు.

## రచయితల సంఘం చందుర్తి మండల కార్యవర్గం

చందుర్తి, (ప్రభాతవార్త) :




చందుర్తి మండల రచయితల సంఘం కన్వీనర్‌గా మేడికాల అంజయ్య, కోకన్వీనర్‌గా శివాల భక్తార్ ఎన్నిక య్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం మండలాల కమిటీ ఎన్నికల్లో భాగంగా చందుర్తి మండల కమిటీ ఎన్నికలను రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాసరవేణి పర్శరాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మంగళవారం రోజున జరిగిన ఎన్నికల్లో చందుర్తి మండలశాఖ కన్వీనర్‌గా రచయిత మెడికాల అంజయ్య, కోకన్వీనర్‌గా రచయిత శివాల భక్తార్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జోగినిపల్లి చందు, మిరుపాల ప్రసాద్, అల్లం లింగయ్య, లింగంపల్లి మధులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మేడికాల అంజయ్య మాట్లాడుతూ సాహిత్య సేవలో మరింత కృషి జరగాలని, పల్లె జీవన విధానం మారుతున్న తరుణంలో కవులు, రచయితలు ముందుకు వచ్చి సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి అందించాల్సిన గురుతర బాధ్యత కవుల, రచయితల మీద ఉందన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు సహకరించిన జిల్లా రచయితలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పద్మశాలీలు చైతన్యంతో రాజకీయంగా ఎదగాలి

**- జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి**

ఓదెల, (ప్రభాత వార్త):



పద్మశాలీలు చైతన్యంతో రాజకీయంగా ఎదగాలని జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి అన్నారు. ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామ పద్మశాలి సేవా సంఘం నూతన కమిటిని మంగళవారం మాజీ ఎంపిపి పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి ఆధ్వర్యంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి మాట్లాడుతూ.... పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేందుకు ముందుకు సాగాలని అన్నారు. ప్రభుత్వం పద్మశాలీలు చిన్నచూపు చూస్తుందని, ఇతర కులస్తులకు పథకాలను అందిస్తున్నట్లు మాదిరిగా పద్మశాలీలకు, చేనేత కార్మికులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. పద్మశాలి కులస్థులకు పెన్షన్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని, నేత కార్మికులకు ఉపాధి లేక కుటుంబ పోషణ భారంగా మారిందని, ప్రభుత్వం చేనేత కార్మిక సంఘంలను నిర్వీర్యం చేసిందన్నారు. రానున్న ఎన్నికలలో పద్మశాలి ఐక్యంగా ఉండి మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైనా కమిటి అధ్యక్షులు డబ్బేట మల్లేశం, ఉపాధ్యాక్షులు మామిడాల రవీందర్, గుల్లపల్లి రాజేందర్, గుడ్ల సదానందం, ఆడెపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వేముల శ్రీధర్, కోశాధికారి గొల్లపల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి నరేందర్, కార్యవర్గ సభ్యులు వేముల లక్ష్మణ్, కర్ర శంకర్, బండి శ్రీనివాస్, కుక్కల వేణు, బుర్ర శ్రీనివాస్, ముఖ్య సలహదారుడు కుడికాల ప్రభాకర్, అరకాల మోహన్, వేముల సత్యనారాయణ, తుమ్మ రాఘవులు, జిల్లా ఉపాధ్యాక్షులు సాయిరి మహేందర్, చిక్కట్ల మొండయ్య, ఆడెపు చంద్రమౌళి, మేర్గు యాదగిరి, అంకం రమేష్, పరికె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

వీర్నపల్లి, (ప్రభాతవార్త):



నిరుపేద కుటుంబా లకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తోందని సర్పంచి భూక్యా భారతి అన్నారు. వీర్నపల్లి మండలం భూక్య తండాలో లబ్ధిదారులకు మంగళవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస మాజీ మండలాధ్యక్షుడు శ్రీరాంనాయక్, నాయకులు తులసీరాం,లింగమూర్తి, శ్రీనివాస్, రంభ, పీర్యా, దేవు, శంకరి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

**- వినాయక మండపాల నిర్వాహకులు సహకరించాలి**

**- ఇంచార్జి తహసీల్దార్ సురేశ్‌కుమార్**

ముస్తాబాద్, (ప్రభాతవార్త) :



పట్టణంలోని పెద్ద చెరువులో వినాయక నిమజ్జన కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి తహసీల్దార్ సురేష్ కుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ రమాదేవి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గాండ్ల సుమతికి నిమజ్జన ఏర్పాట్లపై పలు సూచనలు చేయగా చెరువు కట్టపై ఇప్పటికే లైటింగ్ ఏర్పాటు చేశామని ఇంకా ఏ అవసరాలున్నా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తామని, అన్ని వినాయకులను గురువారం రోజున నిమజ్జనం అయ్యేలా అందరూ సహకరించాలని అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఇంచార్జి తహసీల్దార్ మాట్లాడుతూ వినాయక మండప నిర్వాహకులు సహకరించాలని కోరగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూసుకోవాలని భక్తిశ్రద్దలతో శోభాయాత్ర నిర్వహించాలన్నారు. డీజే సౌండ్‌తో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అలా జరగకుండా మండప నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎంపిడిఓ మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమంలో సమయపాలన పాటించాలని ప్రజలను కోరారు.

## వృద్దులకు అండగా ఆర్మీ అధికారి రాజు

చందుర్తి, (ప్రభాతవార్త) :

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ అధికారి పెరుక రాజు మై గిఫ్ట్ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి నిరుపేద వృద్దులకు



అండగా నిలిచారు. తాను విధులు నిర్వహించే తిరువనంతపురంలో వృద్దులకు దుస్తులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెరుక రాజు మాట్లాడుతూ కనిపించని దేవుళ్ళ కోసం ఎక్కడో వెళ్లి పూజలు ఇస్తామని, కనిపించే అసలు దేవతలు వృద్దులని కొనియాడారు. వృద్దులకు సేవ చేయడానికి మించిన పూజ పుణ్యం వేరెక్కడ దొరకదని అన్నారు. మై గిఫ్ట్ యువ స్వచ్ఛంద సంస్థ తరపున ఆదివారం తిరువనంతపురంలోని వృద్ధాశ్రమ వృద్దులకు ప్రముఖ సాహితీవేత్త, అనువాదకుడు, కవి మై గిఫ్ట్ రూపశిల్పి ఆర్మీ అధికారి డాక్టర్ పెరుక రాజు పండ్లు పంచి వస్త్రాలు బహూకరించాడు. మానవతా దృక్పథంతో సేవ చేయడం మంచిదని ఉన్న ఊరు కన్నతల్లితో సమానమని, యువకులు మానవత్వంతో ఇలాంటి కార్యక్రమాలు పేరుకోసం కాకుండా ప్రేమతత్వంతో చేయాలన్నారు. మంచి నడవడి భూతాదయ ఆలోచనలతో ముందుకు సాగుతూ చెట్టులా సేవచేసే తత్వం అలవర్చుకొని జీవితాన్ని సార్థకం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## యువకులు క్రీడల్లో రాణించాలి

**- సిఐ**

వీణవంక, (ప్రభాత వార్త):



గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు క్రీడల్లో రాణించాలని జమ్మికుంట రూరల్ సిఐ సురేష్, ఎస్ఐ శేఖర్ రెడ్డిలు అన్నారు. పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కిష్టంపేట గ్రామంలోని యువతకు రెండు వాలీబాల్ కిట్స్, నాలుగు క్రికెట్ కిట్స్ సిఐ, ఎస్ఐలు ముఖ్య అతిధిగా హాజరై అందించారు. విద్యార్థులు, యువకులు విరామ సమయంలో ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకుండా సన్మార్గంలో ప్రయాణించేందుకు ఆటల పట్ల ఆసక్తిని పెంచుకుని తద్వారా వాటి ద్వారా గ్రామానికి ఖ్యాతి తీసుకురావాడానికి ముందుకు వెళ్ళాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారు ముత్తయ్య, కార్యక్రమ నిర్వాహకులు సిద్దపల్లి మహిపాల్ రెడ్డితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు పాత్రికేయులు

### జగిత్యాలలో జర్నలిస్ట్ దినోత్సవ వేడుకలు
### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం



*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :*

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు పాత్రికేయులని జగిత్యాల డిఎస్పి రత్నపురం ప్రకాష్ అన్నారు. మంగళవారం పాత్రికేయ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వైశ్య భవనంలో జరిగిన కార్యక్రమంలో పాత్రికేయులను సన్మానించారు. అంతకుముందు వినాయకుని వద్ద పాత్రికేయుల గోత్రనామాదులతో పూజారి అర్చన చేసి ఆశీర్వదించారు. ముఖ్య అతిథిగా జగిత్యాల డిఎస్పి రత్నపురం ప్రకాష్ హాజరై మాట్లాడుతూ పోలీసులు, పాత్రికేయుల మధ్య మంచి సంబందాలు ఉన్నాయని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని యువతకు సూచించారు. వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ, జగిత్యాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమాటాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ నేడు సమాజానికి కళ్ల పత్రికలు, పాత్రికేయులని కొనియాడారు. ఎదు ర్కొంటున్న ప్రజల సమస్యలను సంబందిత శాఖల అధికారుల ముందు ఉంచడ ంలోనే పాత్రి కేయులు సంతృప్తి పడుతారని, తమ వార్తలతో ప్రజా సమ స్యలు పరిష్కారం అయితే ముందుగా సంతోషిం చేది పాత్రికేయులేనని గొప్ప కమిట్మెంట్, సమాజం పట్ల భాద్యతతో ఇష్టంగా పని చేసేవారు పాత్రికే యులేనని పేర్కొన్నారు. ఈ సందర్బంగా పాత్రికే యులకు జర్నలిస్టు డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయ్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు యెరవెల్లి సురేష్, ప్రధాన కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, వైశ్యసంఘం ప్రతి నిధులు కొత్త మోహన్, వుటూరి శ్రీనాథ్, వూటూరి ప్రభాకర్, దేవరశెట్టి జనార్ధన్, జర్నలిస్ట్ ప్రతినిదులు చీటి శ్రీనివాస్ రావు, ఎన్నం కిషన్‌రెడ్డి, సిరిసిల్ల శ్రీనివాస్, ముక్క వేణు, ఎల్లాల రాజేంధర్ రెడ్డి, ధ్యావర సంజీవరాజు, ఎస్. జైపాల్, టివి సూర్యం, జిల్లా సత్యం, గుర్రం చంద్ర శేఖర్, బుగ్గారం శ్రీనివాస్, గుండేటి రాజు, విరాపూర్ రాజు, పొన్నం లావణ్య, లింగారెడ్డి, బోరగల్ల లావణ్య, గంగారెడ్డి, మల్లారెడ్డి, సతీష్, జహీర్, హరీష్, లక్ష్మణ్, నరేష్, వేణు గోపాల్, వంశీరావు, మధు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# రైతుల మెప్పు కోసమే కేంద్రంపై విమర్శలు

### తప్పులను కప్పిపుచ్చుకునేందుకే మోటర్లుకు మీటర్లు అంటూ దుష్ప్రచారం
### బిజెపి జిల్లా నాయకులు ఎడమల శైలేంధర్ రెడ్డి



*జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :*

టిఆర్ఎస్ ఎనిమిదేళ్ల పాలన అన్ని రంగాల్లో విఫలం అయిందని చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే ముఖ్యమంత్రి కెసిఆర్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారని బిజెపి జిల్లా నాయకులు డా. ఎడమల శైలేంధర్ రెడ్డి, మర్రిపెల్లి సత్యంలు అన్నారు. మంగళవారం జగిత్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిజామాబాద్ మీటింగ్‌లో 70 శాతం ప్రజలు ఆధారపడ్డ వ్యవసాయ రంగంపై, కేంద్రంపై కెసిఆర్ విమర్శలు గుప్పించారని రాష్ట్రంలోని రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి తమకు న్యాయం చేయాలని నిరసన తెలియజేస్తే రైతుల చేతులకు సంకెళ్లు వేసి జైలుకు పంపిన ఘనత కెసిఆర్‌దేనని అన్నారు. 2014 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడి పంటలకు మద్దతు దరను కల్పిం చారని, గత వరదల కారణంగా రాష్ట్రంలో వేలాది పంటలు నీట మునిగితే 95 మంది రైతులు ఆత్మహత్య చేసుకు న్నారని, వారిని పరామ ర్శించడానికి ఎవ్వరు రాలేదని, కాని పక్క రాష్ట్రాల రైతులను విమా నంలో రప్పించి విందులు ఏర్పాటు చేసి తెలంగాణ రైతులను కెసిఆర్ విస్మరించారని దుయ్య బట్టారు. అకాల వర్షంతో పంట నష్టపోయిన వారికి చిల్లి గవ్వకూడా ఇవ్వలేదని, 750 మంది పంజాబ్ నకిలి రైతులకు మాత్రం 3 లక్షల చొప్పున ఇచ్చారని విమ ర్శించారు. తెలంగాణలో ఫసల్ బీమా పథకాన్ని అమలుచేస్తే ప్రకృతి వైపరిత్యాల వల్ల జరిగే నష్టం ద్వారా రైతులకు మేలు జరుగు తుందని అన్నారు. గడిచిన ఎనిమిది ఏండ్లలో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇచ్చారో స్వేత పత్రం విడుదల చేయాలన్నారు. చేస్తున్నారని అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వని రైతు భీమా ఒక్క తెలంగాణ ప్రభుత్వంమే ఇస్తుందన్న ముఖ్యమంత్రి ప్రీయమం కట్టే గడువు ముగిసి మూడు వారాలైనా రూ.1444.50 కోట్లు చెల్లించలేని స్థితిలో ఉండి ఇంకా రైతులకు దేశమంతా ఉచిత విద్యుత్ అంటూ ఊదరగొట్టి ఉప న్యాసాలు ఇవ్వడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యాక్షుడు అన్నాడి జలపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేటర్ కౌన్సిలర్స్‌లకు పింఛన్లు మంజూరు చేయాలి

### తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఫోరం
### జగిత్యాల జిల్లా చైర్మన్ పంబాల రామ్ కుమార్

*జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేటర్ కౌన్సిలర్స్ లకు 5000రూపాయలుపింఛన్లు మంజూరు చేయాలని, శాసనసభ సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఫోరంజగిత్యాల జిల్లా చైర్మన్ పంబాల రామ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కోసం, అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పలు సంక్షేమ పథకాలతో ప్రవేశపెట్టిన అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దూసుకు పోతుందని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జగిత్యాల జిల్లా చైర్మన్ పంబాల రామ్ కుమార్ తెలిపారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన కార్పొరేటర్లు కౌన్సిలర్లు ప్రజా సమస్యలను నిరంతరం గుర్తించి వారి సేవలు అందిస్తున్న కౌన్సిలర్లు. డిప్యూటి మేయర్, మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్ లకు శాశ్వతంగా పింఛన్ ప్రతినెల 5 వేల రూపాయల మంజూ రుకై శాసనసభ సమావేశంలో బిల్లు ప్రవేశా ఎట్టాలని, వార్డులల్లో ప్రతి డ్రైనేజి రోడ్డుల కోసం వార్డుల వారీగా 50 లక్షల రూపాయలు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం కోసం విజ్ఞప్తి చేస్తూ, ప్రత్యేక జీవో జారీ చేసి బిల్లు ప్రవేశపెట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



## గల్ఫ్ పోరులో ఆగిన గుండె

*రామడుగు, ప్రభాతవార్త:*

ఉపాధి పోరులో బతుకుదెరువు కోసం ఎడారి దేశం వలస బాట పట్టిన యువకుడు గుండెపోటుతో మృతి చెందడం స్వగ్రామమైన రామడుగులో మంగళవారం విషాదం నెలకొంది. వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన రగాళ్ల శ్రీనివాస్ (25) గత నాలుగు సంవత్సరాలుగా దుబాయి వెళ్లి చాలీచాలని జీతంతో జీవిస్తూ కుటుంబానికి అండగా ఉంటున్నాడు. శ్రీనివాస్ అన్న రగాళ్ల సంపత్ సైతం ఇటీవల దోహెత్తర్‌కు ఉపాధి కోసం అప్పు చేసి వెళ్లాడని బంధువులు తెలిపారు. రోజులాగే డ్యూటీకి వెళ్లొచ్చిన రగాళ్ల శ్రీనివాస్ అలసటగా ఉందని పడుకున్నాడని, తనతో పాటు పనిచేసే మిత్రులు కొద్దిసేవటి తర్వాత లేపే ప్రయత్నం చేస్తే ఎంతకీ లేవలేదని ఫోన్‌లో వారు చెప్పారని మిన్నంటిని రోధనలతో తల్లి రగాళ్ల వెంకమ్మ వివరించిన తీరు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. దుబాయి నుంచి మృతిదేహం రావడానికి మరో మూడు రోజులు పడుతుందని అందరితో కలివిడిగా ఉండే శ్రీను ఎడారి దేశంలో మృతి చెందడం తాము జీర్ణించుకోలేకపోతున్నామని యువకులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.



## ఎల్‌జి గార్డెన్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాలనీవాసులు

*జగిత్యాల టౌన్ ,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణ స్థానిక గణేష్ నగర్‌లోని ఎల్‌జి గార్డెన్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారంతో 7వ రోజు స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కోటగిరి శ్రావన్ కుమార్, కళ, జిల్లా ప్రభాకర్, భాగ్యలక్ష్మి, యాదగిరి మారుతీ రావు, స్వర్ణలత, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, దీక్షస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

*జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కుమ్మరిపల్లి ఆదర్శ పాఠ శాలల్లో ఆంగ్ల మాధ్యమాల్లో భోదిం చుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె. శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబందిత ధృవపత్రాలతో ఈ నెల 15వ తేదీలోగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతిభ, డెమో ఆధారంగా సెలెక్షన్ జరుగుతుందని, అభ్యర్థులు ఎంఏ ఇంగ్లీష్ చేసి, బీఈడిలో ఆంగ్లం మెథాడాలజీ కల్గి ఉండాలని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

## గణేష్ మండపంలో సామూహిక కుంకుమార్చన

*జగిత్యాల కల్చరల్ ,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలోని మార్కొండేయ నగర్‌లోని శివ హిందూ యూత్ ఆద్వర్యంలో సామూహిక కుంకు మార్చన నిర్వహించారు. మంగళవారం ఏకాదశి పురస్క రించుకొని గణేష్ మండపంలో గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, గణేష్ మండపాల వద్ద ప్రతినిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని మార్కొండేయ నగర్ కాలనీలో ప్రతిష్టించిన మంగళ వాయిద్యాల మట్టి గణపతి మండపం వద్ద సామూహిక కుంకుమార్చన కార్యక్రమానికి యూత్ సభ్యులు చేపట్టారు. ఈ సందర్బంగా వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ సాగిన సామూహిక కుంకుమార్చనతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది, ఈ కార్యక్రమంలో లైశెట్టి శివ, మనపురి మహేష్, మెరుగు సాయి కృష్ణ, పరమ్ వినయ్, అరుణ్, అజయ్, వమాన్, జయంత్ నేత తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం వేళ దారిలో విద్యుత్ సమస్యలను చెప్పండి

### ఎన్పిడిసిఎల్ ఆపరేషన్ ఎస్.ఈ వేణుమాధవ్

*జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :*

వినాయక నిమజ్జనం రోజున ప్రతిమలను తరలించే సమయంలో విద్యుత్ తీగల ఇబ్బందులను వెనువెంటనే చెప్పాలని ఎన్పిడిసిఎల్ ఆపరేషన్ ఎస్. ఈ వేణుమాధవ్ మంగళవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. వినాయక నిమర్జనం రోజున విగ్రహాలను వైర్లు అడ్డువస్తున్నాయని కర్రలతో కానీ ఇనుప పైపులతో ఇతర వస్తువులతో వైర్లను జరిపే ప్రయత్నాలు మానుకోవాలని కోరారు. దారిలో విద్యుత్ తీగలతో అడ్డంకులు ఎదురైతే మీ పరిధిలోని విధ్యుత్ అధికారులకు, జగిత్యాల, మెట్‌పల్లి, జిల్లా కంట్రోల్ రూమ్‌ల 9440811398, 7901678208, 7901628366 నెంబర్లతో సంప్రదించాలని ఎస్. ఈ వేణుమాధవ్ కోరారు.

## వినాయక మండపంలో పూజలు

*పెద్దపల్లి, ప్రభాతవార్త:*

పెద్దపల్లి పట్టణంలోని అమర్‌నగర్‌లో చత్రపతి యువసేన ఆద్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జడల సురేందర్ మంగళవారం మండపంలో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సురేష్ బాబు, దేవరాజ్, వెన్నం రవీందర్, కాశిపాక వ వాసు, బొంకూరి అఖిల్, సురేష్, మురళి తదితరులున్నారు.

# రాబోయే ఎన్నికల్లో కోరుట్ల అసెంబ్లీలో బిజెపి గెలుపే లక్ష్యం

**-బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నవీన్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : యువతకు బిజెపిలోకి సభ్యత్వం కోసం బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్ ఆధ్వర్యంలో పట్టణంలో యువజన సంఘాలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ టికెట్ విషయంలో ఎవరికి గ్యారంటీ లేదని గ్రౌండ్ రిపోర్టు మేరకు గెలిచే అవకాశం ఉన్న వాళ్ళకు మాత్రమే టికెట్లు వస్తాయన్నారు. అంతే తప్ప ఎవరో హామీ ఇచ్చారాని నమ్మి మోసపోవద్దని బండి సంజయ్ సూచించినట్లు తెలిపారు. ప్రదాని మోడీ జన్మదినం సందర్భంగా ఈనెల 17నుండి అక్టోబర్ 2వరకు నిర్వహించే కార్యక్రమాలపై జిల్లాల వారీగా 10మందితో కమిటి వేయాలని, కొత్త కార్యక్రమాలు చేపట్టాలని సూచించినట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్,



రక్తదాన, వైద్య, క్రీడ శిబిరాలు నిర్వహించాలన్నారు. జెపి నడ్డా నేరుగా జిల్లా అధ్యక్షులతో మాట్లాడి మోడి జీవిత విశేషాలు, కేంద్ర సంక్షేమ పథకాలపై ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 18సం.లు పైబడిన యువతను యువ మోర్చాలోకి తీసుకోవాలని, 26నుండి 40ఏళ్ళ వారిని పార్టీలోకి చేర్చుకునే అంశంపై దృష్టి పెట్టాలని నేతలకు తరుణ్‌చుగ్ సూచించినట్లు తెలిపారు. ఒక్కో నియోజకవర్గం నుండి 40వేల మిస్డ్‌కాల్స్ రావాలని రాష్ట్రంలో ఈసారి బిజెపి ప్రభుత్వంను ఏర్పాటు చేయాలని, గ్రామగ్రామాన ప్రజాగోస బిజెపి భరోసా ర్యాలీలు చేయాలని పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ తప్పిదాలు స్థానిక ఎమ్మెల్యే వైఫల్యాలతో పాటు అసెంబ్లీ సెగ్మెంట్‌లోని ముఖ్యమైన అంశాలను ఎంపి ధర్మపురి అర్వింద్ కమిటి దృష్టికి తీసుకెళ్ళాలని కేంద్రం నిధులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పని చేయకుండా పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ప్రజలకు చెప్పాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు ఎంపి లక్ష్మణ్, నాయకులు ఇంద్ర సేనారెడ్డి, ప్రేమేంధర్‌రెడ్డి, ద్యుగాల ప్రదీప్‌కుమార్, బంగారు శ్రుతి, సురభి నవీన్‌కుమార్, తుల ఉమ, సాంబారి ప్రభాకర్, బద ్దం గంగాధర్‌రెడ్డి, జెఎన్.వెంకట్, పూదరి కార్తీకేయ, మహిపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనోత్సవం నిర్వహించాలి

**- హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి, జమ్మికుంట సిఐ రామచందర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త: అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను ఇప్పటి వరకు గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు ఎంతో పారదర్శకంగా నిర్వహించారని హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి, జమ్మికుంట సిఐ రామచందర్ రావు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటి నిర్వాహకుల అవగాహన సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏసిపి వెంకట్ రెడ్డి ఉత్సవ కమిటిల సభ్యులకు పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు తాము నిర్వహించుకునే నిమజ్జనోత్సవానికి కావాల్సిన ఏర్పాట్లను ముందుగా తెలియజేసినట్లుయితే మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, శాఖల వారు తగిన ఏర్పాట్లు చేస్తారని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఉత్సవ కమిటి సభ్యులు ఒక కమిటీగా ఏర్పడి నిమజ్జనోత్సవం జరిగే ప్రదేశాన్ని ముందుగా వెళ్ళి పరిశీలించినట్లయితే అక్కడ ఉన్న లోటు పాట్లను తెలుసు కుని తమకు వివరించి నట్లయితే అన్ని శాఖల వారు సమన్వ యంగా నిమజ్జనోత్సవానికి తగిన ఏర్పాట్లు చేస్తారని ఏసిపి వెంకట్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా నిమజ్జోనోత్సవం సమయంలో చిన్న పిల్లలు, వృద్ధులు నిమ జ్జనం చేసే చెరువులు, కుంటలకు దూరంగా ఉండాలని పెద్దపెద్ద వినాయక ప్రతిమలను క్రేన్ల సహాయంతో మాత్రమే నిమజ్జనం చేయాలని అత్యుత్సాహంతో



ఈత రానివారు చెరువుల్లోకి తీయకూడదని, అలాంటి వారిని తగినంత దూరంగా ఉంచడం శ్రేయస్కరమని అన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, మద్యం సేవించరాదని, తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక సిఐ కె. రామచంద్ర రావు, ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీ, మున్సిపల్ కమీషనర్ కె. సమ్మయ్య, విద్యుత్ సబ్ ఇంజనీర్లు, సౌమ్య, శ్రావణ్, గణేష్, మండపాల ఉత్సవ, కమీటలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పేందుకే స్వచ్ఛ గురుకుల కార్యక్రమం**

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

వేములవాడ, ప్రభాతవార్త : తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్



పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీలకు చదువుతో పాటు అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం ఆయన వేములవాడ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల (బాలికలు)ను క్షేత్ర స్థాయిలో సందర్శించి విద్యార్థినీలకు కల్పిస్తున్న మౌళిక వసతులపై ఆరా తీసి, స్వచ్ఛ గురుకులం కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకులంలో ఎంత మంది విద్యను అభ్యసిస్తున్నారనే వివరాలను ఆరా తీశారు. పాఠశాల, జూనియర్ కళాశాల కలుపుకుని మొత్తం 537 మంది విద్యార్థినీలు గురుకులంలో విద్యను అభ్యసిస్తున్నారని కలెక్టర్‌కు ప్రిన్సిపాల్ వివరించారు. విద్యతో పాటు చక్కని మౌళిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. విద్యార్థినీలతో మాట్లాడి అన్ని సదుపాయాలు సంతృప్తికర స్థాయిలో ఉన్నాయా ఏమైనా ఇబ ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గురుకులాల్లో ప్రశాంతమైన, ఆరోగ్య వంతమైన పరిశుభ్ర తమైన వాతావరణం నెల కొల్పేందుకు వీలుగా ప్రభుత్వం స్వచ్ఛ గురుకులం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. కార్యక్రమం పూర్తయ్యే ంతవరకు రోజూవారీ కార్యక్రమాలు గురుకులంలో క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురుకులంలో డార్మెటరీలు, తరగతి శుభ్రం చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి మోహన్, గురుకులాల కోఆర్డినేటర్ జాక్వెలిన్, మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్‌రావు, ప్రిన్సిపాల్ విజయ కుమారి, తదితరులు ఉన్నారు.

**ఎంఎల్ఎపిలో నాటిన మొక్కలనీ ౨ సంరక్షించాలి**

మల్టీ లేయర్ ఎవన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా నాటిన మొక్కలన్నీ సంరక్షించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. మంగళవారం వేములవాడ గ్రామీణ మండల పరిధిలోని వట్టెంల, ఫాజుల్‌నగర్ గ్రామాల్లో రోడ్ల వెంబడి నాటిన మల్టీ లేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్‌ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సంవత్సరం మల్టీ లేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్ ఎన్నిక మొక్కలు నాటారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వట్టెంల, ఫాజుల్‌నగర్ గ్రామాల్లో 400 చొప్పున మల్టీ లేయర్ ఎవెన్యూ పా ్లంటేషన్‌లో భాగంగా నాటేందుకు లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, లక్ష్యానికి అనుగుణంగా రెండు గ్రామాల్లో పూర్తి స్థాయిలో మొక్కలు నాటడం జరిగిందని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నాటిన మొక్కలన్నీ సంరక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ మొక్కకు ట్రీ గార్డు అమర్చాలని సూచించారు. ఈ పరిశీలనలో ఎంపిడివో రాంరెడ్డి, ఎంపివో శ్రీధర్, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చెల్లించాలని బిఎంఎస్ విన్నపం

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చెల్లించాలని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని మంగళవారం కలిసిన బిఎంఎస్ కేంద్ర కార్యదర్శి జేబిసిసిఐ సభ్యులు కొత్త కాపు లక్ష్మారెడ్డి విన్నవించారని దీనికి మంత్రి సానుకులంగా స్పందించారని అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ నాయకులు బొగ్గు పరిశ్రమల ఇంచార్జీ జేబిసిసిఐ సభ్యులు కొత్త కాపు లక్ష్మారెడ్డి ఢిల్లీలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికులు చాలి చాలని వేతనాలతో గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారని, వారికి రూ.10 వేలకు తగ్గాకుండా బోనస్ చెల్లించాలని లక్ష్మారెడ్డి విన్నవించారని దీనికి స్పందించిన కేంద్ర మంత్రి సానుకులంగా స్పందించి తక్షణమే ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారని, అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా పోన్‌లో మాట్లాడిన ఆయన కాంట్రాక్టు కార్మికులకు అన్ని విధాలుగా న్యాయం జరిగేలా పోరాటం చేస్తామని తెలిపారు.

# మంత్రి కెటిఆర్‌ను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :



హైదరాబాద్ అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్,ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావును మర్యాద ్పూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణ రెడ్డి,బీరం హర్షవర్ధన్‌రెడ్డి,వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్‌లు కూడా ఉన్నారు.

# గోలి మనోహర్‌ను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్

జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :



జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ తండ్రి గోలి మనోహర్ అనారోగ్యంతో స్థానిక సతీష్ కుమార్ హాస్పిటల్‌లో ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల మున్సిపల్ చైర్మన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్.వెంట కౌన్సిలర్స్ పంబల రాము,కోర గంగమల్లు,నాయకులు సిరికొండ సింగరావ్,దాసరి ప్రవీణ్ ఉన్నారు.

# గ్యారంటీ లేకుండా బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి

**అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన నాయకులు**

పెద్దపల్లి, ప్రభాతవార్త: పేద, మద్యతరగతి ప్రజలకు ఆర్థిక స్వావలంబన కల్పించాలనే సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సబ్సిడి రుణాలను మంజూరు చేయడంలో బ్యాంకులు తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తున్నాయని మాతృ అర్చన గ్రామీణ, పట్టణ సామాజిక సంస్థ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సంస్థ వ్యవస్థాపకుడు శిలివేరి గణేష్ మాట్లాడుతూ గ్యారెంటీ లేకుండా బ్యాంకులు లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకులు పెడుతున్న కొర్రీలతో లబ్దిదారులు సబ్సిడి రుణాలను పొందలేకపోతున్నారని, దీని వలను ప్రభుత్వ పథకాలు అమలు కాక లక్ష్యాలను చేరలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బూర్ల లక్ష్మీనారాయణ, జేఏఎస్ కార్యదర్శి కృష్ణామూర్తి, గుంటి గణపతి, బిఎంఎస్ జిల్లా కార్యదర్శి పరికిపండ్ల సుమన్, వినయ్, ఇందారపు శంకర్ తదితరులున్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

### - సర్పంచ్ మాట్ల మధు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని సర్పంచ్ మాట్ల మధు అన్నారు. తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు సర్పంచ్ మాట్ల మధు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఏడుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతోమంది పేదలకు మేలు జరుగుతుందన్నారు. చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల మధు, ఉపసర్పంచ్ సతీష్‌రెడ్డి, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, పూర్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు రాంరెడ్డిని సన్మానించిన గౌడ సోదరులు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఏసిరెడ్డి రాంరెడ్డిని గోపాల్‌రావుపల్లి గ్రామ గౌడ సోదరులు శాలువాతో



సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సోదరులు రాంరెడ్డి మండల రెడ్డి సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాంరెడ్డి రాజకీయంగా మరింత ఎదిగి, ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఘనంగా సత్కరించిన గౌడ సోదరులకు రాంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సోదరులు తీగల భూమయ్య, రంగు మల్లయ్య, గొడిసెల ఎల్లయ్య, బొలగం రాములు, తీగల అంజయ్య, నరసయ్య, రంగు బాలయ్య, బొలగం లచ్చయ్య, బొలగం రాజు, రంగు దేవేందర్, బొలగం భాను, రంగు శ్రీనివాస్, బొలగం చింటూ, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భాజాపా గణేష్ మంటపం వద్ద ఘనంగా గణపతి హోమం

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ ఆంధ్రాబ్యాంకు ముందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గణపతి హోమం నిర్వహించారు. పదకొండు మంది అర్చకులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా పట్టణ ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, 28వ వార్డు కౌన్సిలర్ ప్రతాప హిమబిందు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, జిల్లా అధికార ప్రతినిధి గోపు బాలరాజు, జిల్లా కోశాధికారి దువ్వ విజయ్‌తో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పండగ వాతావరణంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

### - ఎంపీపీ శరత్‌రావు

### - ముఖ్యమంత్రి మానస పుత్రిక కళ్యాణలక్ష్మి షాదిముబారక్ పథకం

### - జడ్పిటిసి గుండం నర్సయ్య

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని రైతు వేదికలో 89 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు




మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు పండగ వాతావరణంలో ఒకే వేదికలో ఇవ్వాలనే సంకల్పంతోనే మండల కేంద్రంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. 89 మంది లబ్ధిదారులకు ఎంపీపీ శరత్‌రావు భాగ్యశ్రీ దంపతులు వారి సొంత ఖర్చులతో 89 మంది లబ్ధిదారులకు కేటిఆర్ సూచనల మేరకు ఆడపడుచు కట్నంగా భావించి చెక్కుతో పాటుగా చీరను అందించారు. ఈ పథకం ముఖ్యమంత్రి మానస పుత్రిక అని కొనియాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు ధన్యవాదాలు తెలిఆపరు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ సురేష్ కుమార్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన ఎంపీపీ దంపతుల వివాహ వార్షికోత్సవ సంబరాలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మద్దికుంట గ్రామ సర్పంచ్ ముస్తాబాద్ మండల ఎంపీపీ జనగామ భాగ్యశ్రీ శరత్‌రావు దంపతుల వివాహ వార్షికోత్సవ సంబరాలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర ్తల మధ్య అంబరాన్నంటేలా జరిగాయి. ముందుగా దంపతులిరువురు అయ్యప్పస్వామి, ఆంజనేయస్వామి



ఆలయాల్లో పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు రాజు గురు స్వామి ఆశీర్వచనాలు అంది ంచారు. తదుపరి ఎంపీపీ నివాసం వద్దకు భారీగా చేరుకున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల కోలాహలాల మధ్య కేక్ కట్ చేసి వివాహ వార్షికో త్సవ వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వినాయకుని వద్ద భక్తులకు అన్నదానం

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని పద్మనగర్ పద్మశాలి సంఘ: ఆధ్వర్యంలో వినాయకుని వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస, రూరల్ సీఐ ఉపేందర్, ఎంపిడివో లచ్చాలు, ఎస్ఐ లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు మోర శ్రీకాంత్, మండల పరిషత్ సూపరిండెంట్ విజయేందర్‌రెడ్డి, పద్మశాలి



## ఎల్లారెడ్డిపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో చిదుగు గోవర్ధన్‌గౌడ్‌కు ఆత్మీయ సన్మానం

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :**
ఎల్లారెడ్డిపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిదుగు గోవర్ధన్‌గౌడ్‌కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఎల్లమ్మతల్లి దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో చిదుగు గోవర్ధన్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్‌గౌడ్ జిల్లాలోని గౌడన్న కుటుంబాలకు ఆర్థికసాయం చేయడం అభినందనీయమన్నారు. పది, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమోంటోలు అందించడం శుభపరిణామమన్నారు. పేద విద్యార్థుల ఫీజు చెల్లించడం ఆదర్శనీయమన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్‌గౌడ్ మాట్లాడుతూ గౌడన్నల అభివృద్ధికి తన శాయశక్తుల కృషిచేస్తానని వారు తెలిపారు. జిల్లాలో గౌడన్నలు ఐకమత్యంతో ముందుకు సాగాలన్నారు. ఎల్లారెడ్డిపేట గౌడ సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా సభ్యులందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గుంట శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు పుల్లయ్యగారి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గంట బాలాగౌడ్, నాగుల ఎల్లయ్యగౌడ్, గంట అంజయ్యగౌడ్, పందిర్ల లింగంగౌడ్, గంట దత్తాద్రిగౌడ్, పుల్లయ్యగారి నారాయణగౌడ్, గంట దేవాగౌడ్, గంట రవిగౌడ్, నాగుల ప్రదీప్‌గౌడ్, గంట శ్రీనివాస్‌గౌడ్, బుచ్చి లింగం సంతోష్‌గౌడ్, నాగుల పెద్ద తిరుపతిగౌడ్, నాగుల శ్రీనివాస్‌గౌడ్, గంట వెంకటేష్‌గౌడ్, వర్దవెల్లి నాగరాజుగౌడ్, గంట బాలకృష్ణగౌడ్, తుపాకుల వెంకట్‌గౌడ్, గంట దుర్గయ్యగౌడ్, గంట రాములుగౌడ్, మాజీ సర్పంచ్ బాలరాజు నర్స గౌడ్, ఎల్లారెడ్డిపేట గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పాడి రైతు భరోసా భీమా చెక్కుల పంపిణీ

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ సిహెచ్ రాజేశ్వరరావు, ఏఎంసి అగ్రహారం పరిధిలో గల పాడి రైతు భరోసా పథకం



ద్వారా మరణించిన పాడి రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున 9 మంది పాడి రైతు కుటుంబాలకు 4 లక్షల 50 వేల రూపాయల చెక్కులను మంగళవారం అందజేశారు. అందులో భాగంగానే తంగళపల్లి మండలంలోని నర్సింహులపల్లె గ్రామంలో మంద అంజయ్య కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయల చెక్కును కరీంనగర్ డెయిరీ చైర్మన్ సిహెచ్ రాజేశ్వరరావు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ బోర్డు డైరెక్టర్ ఎం. ప్రభాకర్‌రావు, అగ్రహారం మేనేజర్ గట్టు రవీందర్, అసిస్టెంట్ మేనేజర్ ఉచ్చిడి రాజిరెడ్డి, సంస్థ అధ్యక్షులు కొండెటి తిరుపతిరెడ్డి, సూపర్‌వైజర్ గుర్రం సతీష్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న సభను విజయవంతం చేయండి

### - గసికంటి అరుణ్

**రుద్రంగి, ప్రభాతవార్త :** కరీంనగర్ ఇందిరా గార్డెన్‌లో బుధవారం తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహించనున్న ముఖ్య కార్యకర్తల సమావేశానికి వేములవాడ నియోజకవర్గ తీన్మార్ మల్లన్న కుటుంబ సభ్యులందరూ హాజరై అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రుద్రంగి మండల తీన్మార్ మల్లన్న కన్వీనర్ గసికంటి అరుణ్ అన్నారు. ఈ సందర్భంగా గసికంటి అరుణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అవినీతిపై పోరాడుతున్న తీన్మార్ మల్లన్నను అందరూ బలప రచాలని, ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని అవినీతిని కూకటి వేళ్ళతో పెకలించివేస్తామన్నారు.



## రైతులు పంట పొలాలలో తెగులు నివారణ చర్యలు చేపట్టాలి

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలంలో రైతులు పంట పొలాలలో ఆశిస్తున్న తెగులుపై జాగ్రత్త పడి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ సైంటిస్టులు సూచించారు. మంగళవారం మల్యాల మండలంలోని పోతారం రామన్నపేట, నూకపల్లి గ్రామాలలో పలు పంట పొలాల క్షేత్ర పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా మొక్కజొన్నలో ఆకుపచ్చ, తెగులు, పసుపు పంటలో మర్రి ఆకు తెగులు, దుంప కుళ్ళు, దుంప ఈగ, వరిలో కాండం తలుచు గురుపుతో పాటుగా పత్తిలో పండు ఆకు తెగులు ఆశిస్తున్నట్లు తమ పరిశీలనలో తేలినట్లు సైంటిస్టులు తెలిపారు. రైతులు తెగులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తమ పంట పొలాలకు వెళ్ళి తెగులు, పురుగుల నివారణకు సంబంధిత వ్యవసాయ అధికారులు సంప్రదించి నివారణ చర్యలను చేపట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ విజయ భాస్కర్, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన పారమిత ఉపాధ్యాయుడు

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*

స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు లలిత్ మోహన్ సాహు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు - 2022 కి ఎంపికైనట్లు పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు సంజయ్ భట్టాచార్య తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియం లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, డిఈఓ జనార్దన్ రావు, ట్రస్మా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు చేతుల మీదుగా అవార్డుని అందుకున్నాడు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు - 2022 కి ఎంపికైనా సాహు ని పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, రాకేష్, వినోద్ రావు, అనూకర్ రావు, వియుఎం ప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకులు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదిన ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా జమ్మికుంట పట్టణంలోని గోదావరి అర్బన్ మల్టీ స్టేట్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటి వారు పట్టణంలోని పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూర విజయేందర్ రెడ్డి, నూనె శ్రీనివాస్, గూడూరి రఘుపతి రెడ్డి, అరెల్లి రమేష్, మంతపురి పరశురాములను బ్రాంచ్ మేనేజర్ కొండ కుమార్ స్వామి శాలువాలు మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది వి. సతీష్, టి. సుజన్ కుమార్, బి. జ్యోతి, ఎండి. రాహుల్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన వారు గోదావరి అర్బన్ వారి సేవలను కొనియాడారు.



## గణపతి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదానం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల సాయిబాబా దేవాలయం దగ్గర ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, రాధిక దంపతులు మంగళవారం ఉదయం గణపతి పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చైర్మన్ దంపతులు మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి ఆ దంపతులిద్దరూ దగ్గరుండి ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.... పట్టణ ప్రజలందరూ గణపతి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని, మనస్పూర్తిగా కోరుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరు భోజనం చేసి వెళ్ళాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## దళిత బంధు పథకంతో దళితుల జీవితాలలో వెలుగులు

### -- మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

దళితులు జీవితాలలో వెలుగులు నింపేందుకు దళిత బంధు పథకాన్ని సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు అన్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల లత ప్రభాకర్ ( ప్రభు ) దళిత బంధు పథకం ద్వారా ఎంపిక చేసుకున్న ప్రభు రైస్ డిపోను మంగళవారం జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ పక్కన ఆయన ప్రారంభించి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు మాట్లాడుతూ.... గత 75 సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వాలు దళితుల అభివృద్ధి గురించి ఏ ఒక్క రోజున ఆలోచించలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సిఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని దళిత బంధు పథకాన్ని రూపొందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్, వార్డ్ మెంబర్లు బండి రవీందర్, గంగారపు ప్రదీప్, టిఆర్ఎస్ నాయకులు అంబాల రాజు, గుల్లి రవి, బండారి ప్రశాంత్, ఇనుగాల సతీష్, ఎండి. బషీర్, శంకర్, సురేష్, మధునయ్య పాల్గొన్నారు.



## ఆల్ఫోర్స్‌లో గణేశునికి మహా నైవేద్యం సమర్పణ

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*

స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ - టెక్నోలో మంగళవారం గణేశునికి



ఘనంగా వివిధ రకాల ప్రసాదాలతో మహా నైవేద్యం సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి. వనజా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విఘ్నాలను తొలగించి సకల శుభాలను అందించేటువంటి దేవుడు శ్రీ మహా గణపతి అన్నారు. మహా గణపతి పూజ చాలా ప్రాశస్త్యమైనదని, ఎంతో పుణ్య ఫలాలను అందిస్తుందని తెలిపారు. తల్లిదండ్రుల పట్ల ప్రదర్శించేటువంటి గౌరవం సోదరుల పట్ల చూపించేటువంటి అనురాగానికి మారుపేరు వినాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

*మల్యాల, ప్రభాత వార్త:*

రాష్ట్రంలో యాదవులు ఆర్థికంగా, సామాజికంగా విద్య, రాజకీయపరంగా వెనుకబడి పోయారని, యాదవ సమాజం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బల్యాం మల్లేశం, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కొక్కెర మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ.... యాదవ విద్యార్థులు, యువత చేయూత లేక నిరుద్యోగంతో ఆర్థికంగా వెనుకబడి కుటుంబాలు అవస్థలు పడుతున్నాయని, విద్య, ఉద్యోగంలో వెనుకబడి రాజకీయ ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటున్నారని వారు విమర్శించారు. వెనుకబడిన యాదవుల సంక్షేమానికి ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేకించి యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్‌లో ప్రతి ఏటా 3వేల కోట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.



## అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలి

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

మహిళా, శిశు సంక్షేమ శాఖ, అంగన్‌వాడీ సేవలను అర్హులు వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని గ్రామ సర్పంచ్ పిన్‌రెడ్డి వసంత నరసింహ రెడ్డి అన్నారు. మంగళవారం శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలకు పోషణ ఆహారం పై అవగాహన కల్పించి, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ, అంగన్‌వాడీ టీచర్ జీవ సాధన, ఆయా, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త

# కలెక్టర్‌ను కలిసిన ప్రెస్‌క్లబ్ సభ్యులు

**నేరడిగొండ, ప్రభాతవార్త**

నేరడిగొండ మండల నూతన ప్రెస్‌క్లబ్ ఇటీవల ఎన్నుకున్న సందర్భంగా మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో పాటు ఆర్‌డీఓ రాథోడ్ రమేశ్‌లను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. నేరడిగొండ మండల విలేకరుల ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ ఆర్‌డీఓ ఇద్దరి దృష్టికి తీసుకొచ్చారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ మాట్లాడుతూ నేటి సమాజంలో విలేకరులంటే ప్రజల సమస్యలను అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకురావడంతో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు చేపడుతున్న పనులను ప్రజల దృష్టికి తీసుకురావడంతో ప్రత్యేక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొప్పుల ప్రమోద్, గౌరవాధ్యక్షుడు షేక్ ఫసియోద్దీన్, ఉపాధ్యక్షుడు ఏలేటి సృజన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జాదవ్ రామారావు, సంయుక్త కార్యదర్శి అజయ్ , కోశాధికారి నలిమేల పోతన్న, ప్రధాన సలహాదారులు షేక్ అజర్ సలహాదారులు, అజయ్, మదన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైన అచల

**నేరడిగొండ, ప్రభాతవార్త**



ఆగస్టు 31న మెదక్ జిల్లాలో సీనియర్ బేస్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని అత్యుత్తమ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ టీం తరపున ప్రతినిధ్యం వహించానున్నారు. ఈ పోటీలు ఈనెల 8 నుంచి 12 వరకు పంజాబ్ రాష్ట్రంలోని లవ్లీ ప్రొవెసినల్ యూనివర్సిటీలో జరగనున్నాయి. ఈ సందర్భంగా జిల్లా సాఫ్ట్ బాల్ ప్రెసిడెంట్ జాదవ్ అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్, పీఈటీ ప్రెసిడెంట్ పార్ధసారథి, పెట ప్రధాన కార్యదర్శి స్వామి అభినందించారు. నేరడిగొండ ఎంపీపీ సజన్ ఈసందర్భంగా మాట్లాడుతూ అన్ని రంగాలలో పాల్గొనాలని నేరడిగొండ మండలానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఎటువంటి సహాయం కావాలన్న మేము వెన్నంటి ఉండే సత విధాలుగా ప్రోత్సహిస్తామన్నారు. అనంతరం మోహన్, నాగరాజ్, గౌతమ్‌లు అభినందించారు.

## జై కిసాన్ గణేష్ మండల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**తలమడుగు, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలో జై కిసాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయకుడి నవరాత్రుల్లో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు మండల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, స్థానికులు వినాయకుడి దర్శించుకొని అనంతరం అన్నదాన కార్యక్రమంలో హాజరై గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి కోరికలు కోరుకొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జై కిసాన్ గణేష్‌ను తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ సోమవారం సాయంత్రం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు జై కిసాన్ గణేష్ మండల్ ఆధ్వర్యంలో అతిథి మర్యాదలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కల్లెం కరుణాకర్‌రెడ్డి, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీఓ రామాకాంత్, ఎంఈఓ నారాయణ, వీడీసీ చైర్మన్ రవి, జై కిసాన్ గణేష్ మండల్ అధ్యక్షులు ఎలుగు ఆనంద్, పిడుగు అభిరామ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానికులు గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఏడుగురు మట్కా జూదరుల అరెస్ట్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ ఈ చంద్రమౌళి ఆధ్వర్యంలోని బృందం సోమవారం రాత్రి ఉట్నూర్ పట్టణంలోని మట్కా నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీ చేయగా ఎండి యాసిన్ మోమిన్‌పురకు చెందిన వ్యక్తి ఆధ్వర్యంలో 9బృంద సభ్యులు మట్కా నిర్వహిస్తుండగా సంఘటన స్థలంలో పట్టుబడ్డారని సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ తెలిపారు. వీరి వద్ద నుంచి 42,670 నగదు ఐదు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఉట్నూర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ ఆపరేషన్‌లో సీసీఎస్ సిబ్బంది రహత్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్‌బుక్, పెన్నులు అందజేత

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని తలమడుగు మండలంలోని అర్లి(కె) గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి రూ.10వేలు విలువ గల నోట్‌బుక్‌లను పెన్నులను విద్యార్థులకు అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మేకల మధుకర్ హాజరై ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడార. విద్యార్థులను ఈ రోజుల్లో మన వంతుగా ఇటువంటి విధంగా ప్రోత్సహిస్తూ ఉంటే, విద్యార్థుల పట్ల అంకితభావంతో పని చేస్తూ ముందుకు సాగితే విద్యార్థులకు అండగా కూడా ఉన్నట్టు మీ ఎదురు చేసే ఈ సేవ ఎప్పటికీ మరిచిపోయామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిష్టన్న, మహారాష్ట్ర బ్యాంక్ ఆఫ్ మేనేజర్ శ్రీకాంత్ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి తలమడుగు పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ నేతుల గంగన్న, ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, గ్రామ పెద్దలు వెంకటస్వామి, రమేశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలలో డీజేలకు అనుమతి లేదు

**- ఎస్పీ సీహెచ్ ప్రవీణ్‌కుమార్**

**ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త**



పట్టణ కేంద్రంలోని గణేష్ మండపాలను నిమజ్జన ప్రదేశాలను జిల్లా ఎస్పీ ప్రవీణ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ కేంద్రములోని గణేష్ నవరాత్రులలో భాగంగా గణేష్ మండపాల వద్ద నిత్యం అందుబాటులో ఉండాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉత్సవ కమిటి సభ్యులకు తెలిపారు. మండపాల వద్ద పూజల కొరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లు వినియోగించాలని అన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని అన్నారు. అలాగే పోలీస్‌స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాలను సందర్శిస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. గణేష్ నవరాత్రులను కులమతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకుని నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేకతను, పరవిత్రతను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యరకమంలో ఖానాపూర్ సీఐ అజయ్ బాబు, ఎస్ఐ రజనికాంత్, సిబ్బంది, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 ఉద్యోగాలపై అవగాహన సదస్సు

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మినర్సింహం**

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా త్వరలో గ్రూప్–2 ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడుతున్న దృష్ట్యా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులకు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11 గంటలకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.లక్షినర్సింహం తెలిపారు. ఇందులో భాగంగా అభ్యర్థులకు గ్రూప్–2 సెలబస్‌పై విశ్లేషణ, ప్రిపిరేషన్ విధానం గురించి వివరించడం జరుగుతుందని, అభ్యర్థులు సందేహాలను నివృత్తి చేయడం జరుగుతుంది వారు తెలిపారు.

# గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించాలి





వంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్, భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

## - కలెక్టర్ రాహుల్‌రాజ్



కాగజ్‌నగర్, ప్రభాతవార్త

జిల్లాలోని గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కాగజ్‌నగర్ కేంద్రంలో గల మహాత్మజ్యోతిబాపులే, మైనార్టీ గురుకులాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకులాల్లో కల్పిస్తున్న వసతులను , విద్యార్థులకు అందిస్తున్న భోజనంతో పాటు స్టోర్‌రూంలోని వస్తువులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఎప్పటికప్పుడు వార్డెన్‌లు, ప్రిన్సిపల్ పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం నుండి అందుతున్న ప్రతీ వస్తువులు విద్యార్థులకు చేరాలని తెలిపారు. ప్రతీరోజు విద్యార్థులపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకోవాలని అవసరమైన మందులు అందజేయాలన్నారు. సిబ్బంది అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్‌లు, సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## - జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త

పేదల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్ద పీఠ వేస్తున్నారని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆసరా పెన్షన్ కార్డులు పంపిణి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 57 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఆసరా పింఛన్‌లు అందిస్తున ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే అన్నారు. అర్హులైన వారందరికి పింఛన్‌లు అందిస్తామని చెప్పిన మాటను సీఎం కేసిఆర్ నిలబెట్టుకున్నారని అన్నారు. బురదగూడ గ్రామానికి చెందిన 45 మంది, వంజిరి గ్రామానికి చెందిన 59 మంది వృద్ధులకు, వికలాంగులకు, వితంతులకు పింఛన్ కార్డులు పంపిణి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీపురుశెట్టి శంకర్, ఎంపీడీఓ శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌ఖాన్, వంజిరి సర్పంచ్ ముంజం రమేష్, బురదగూడ సర్పంచ్ చటారె స్వాతి పోశెట్టి, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఆసరా పెన్షన్ కార్డులు అందజేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు



# నూతన పెన్షన్‌దారులకు కార్డుల పంపిణీ

ముధోల్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వద్ద, వికలాంగుల, వితంతువులకు విజయవంతంగా అందిస్తున్న ఆసరా పెన్షన్ల అర్హత వయసు 65 నఉండి 57 ఏళ్లకు తగ్గించి మరింత మందికి అవకాశం కల్పించిందని ఎంపిపి ఆయేషా అఫ్రోజ్‌ఖాన్, జడ్పిటిసి సురేంధర్ రెడ్డి అన్నారు. ఈమేరకు మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన ఆసరా పెన్షన్ కార్డులను మంగళవారం మండలంలో రువ్వి, విట్టోలి, గన్నోరా, ఆష్ట, బోరిగాం గ్రామాల్లో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సురేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సరైన పరిహారం అందించండి : ఎంపిపి

లోకేశ్వరం, ప్రభాతవార్త

తమ గ్రామస్థులకు ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ ప్రకారం ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చూడాలని మండల వైస్ ఎంపిపి మామిడి నారాయణరెడ్డి అన్నారు. లోకేశ్వరం మంలంలోని పంచగుడి గ్రామం మీదుగా నందిపేట్ నుండి నిజామాబాద్ వెళ్లేందుకు ప్రధానరహదారి నిర్మాణం పనులు చేపట్టిన సంగతి తెలిసిందే. కాగా రహదారి నిర్మాణానికి సర్వే చేయగా రోడ్డు విస్తీర్ణంలో పంచగుడి గ్రామానికి చెందిన 51 మంది కుటుంబీకుల ప్లాట్లు, ఇండ్లు కోల్పోవల్సి వస్తుంది. ఇంట్టి ప్లాట్ల విలువ 2020 సంవత్సరానికి గాను 150 గజాల ప్లాటుకు 8 లక్షల రూపాయలు డిమాండ్ ఉండగా ప్రభుత్వం ఇచ్చే పరిహారం చాలా తక్కువగా ఉందని పేద కుటుంబాల వారు నష్టపోకఉండా ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం అందించేలా చూడాలని, లేనిపక్షంలో బైపాస్ మార్గం ద్వారా రోడ్డు మార్గాన్ని నిర్మించేలా ఏర్పాట్లు చేయాలని పంచగుడి గ్రామ భూ నిర్వాసితులు మంగళవారం రోజు భైంసా ఆర్‌డివో లోకేశ్వర్‌రావు, తహసిల్దార్ సరితలకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లన్న, మాజీ సర్పంచ్ గంజాల గంగాధర్, ప్రతాప్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, విడిసి సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

విద్యార్థుల మరణాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని బీజేపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట బీజేపి యువమోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండి పడ్డారు. దీని కారణంగానే జిల్లాలోని గురుకులాల్లో ఇప్పటి వరకు నలుగురు విద్యార్థులు మృతిచెందారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు సుచిత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్, కోర్ కమిటి మెంబర్ అజ్మీర ఆత్మారాం నాయక్, జిల్లా ఉపాధ్యాక్షురాలు రాధిక, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత, సంస్కృతులకు ప్రతీక వినాయక చవితి

**- డీసీపీ అచల్ మహాజన్**

మంచిర్యాల, ప్రభాతవార్త

ఆధ్యాత్మికత, సంస్కృతులను ప్రతిబింభించేది వినాయక చవితి పండుగ అని మంచిర్యాల డీసీపీ అచల్ మహాజన్ అంజనీపుత్ర ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్‌లు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం అంజనీపుత్ర ఎస్టేట్స్ ఆధ్వర్యంలో సున్నంబట్టివాడ లోగల కార్యాలయం ఎదుట నవరాత్రుల పూజా కార్యక్రమంలో డీసీపీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర పండుగలలో వినాయక చవితి ప్రతి ఒక్కరికి ప్రీతికరమైన పండుగన్నారు. అంజనీపుత్ర చైర్మన్ శ్రీధర్ నేతృత్వంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, సమాజంపై ప్రతీ ఒక్కరూ బాధ్యతతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ నారాయణ నాయక్, ఎస్సైలు అంజయ్య, తహశీల్దార్, చైర్మన్ గుర్రాల శ్రీధర్, డైరెక్టర్లు పిల్లి, రవి, గంగుల సంతోష్, సూరినేని కిషన్, గుర్రాల సురేష్, దొమ్మటి తిరుపతి, గడిగొప్పుల తిరుపతి, కాసర్ల రాజు, సదానందం, పూసాల వెంకన్న పాల్గొన్నారు.



# మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడు..

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి పట్టణంలోని 24-డీప్ ఏరియాలో నివాసం ఉంటున్న వన్‌టౌన్ పోలీస్ కానిస్టేబుల్ మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మహిళలు జెట్టి హేమలత, రాళ్లబండి మానసలు తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇల్లు లేదని మల్లేష్ తమ వద్దకు వస్తే 24- డీప్ కాలనీకి వెళ్లి తమకు తెలిసిన సింగరేణి కార్మికుడు జి. రమేష్‌కు చెందిన క్వార్టర్ నెంబర్ డీ-46 ను అద్దెకు ఇప్పించామని వారు తెలిపారు. యదాతదంగా ఈ క్వార్టర్‌ను ఉంచాల్సినది కాక కబ్జా చేసి మల్లేష్ తన స్వంతం చేసుకునేందుకు కూల్చివేసి ఇల్లు కట్టే ప్రయత్నం చేస్తున్నాడని వారు తెలిపారు. ఈ విషయాన్ని ప్రశ్నించిన జెట్టి మురహరిరావును కానిస్టేబుల్ మల్లేష్, అతని భార్య సంధ్యలు ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారు తెలిపారు. ఈ విషయంపై బెల్లంపల్లి తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయగా తహశీల్దార్ సెక్షన్ 45 కింద పరిగణించారని వారు తెలిపారు. ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమీషనర్‌కు మంచిర్యాల డీసీపీకి బెల్లంపల్లి ఏసీపీలకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.




# సామాజిక శక్తులే నాయకత్వం వహించాలి

బెల్లంపల్లి, ప్రభాతవార్త

భారత మార్క్సిస్టు కమ్యూనిస్ట్ పార్టీ (ఐక్య) మంచిర్యాల జిల్లా కార్యదర్శివర్గ సమావేశం జిల్లా కార్యదర్శి సబ్బని కృష్ణ అధ్యక్షతన బెల్లంపల్లి పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశంలో మతోన్మాద ఫాసిస్టు బిజేపీ పాలనకకు వ్యతిరేకంగా దోపిడీ పాలకవర్గ బూర్జువా, పెట్టుబడిదారి పార్టీలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యం కావాలని, ఐక్యత సాధించే వరకు ప్రత్యామ్నాయ శక్తిగా కమ్యూనిస్టు వామపక్ష సామాజిక సంఘటన నిర్మాణం ఏర్పడాలని అందుకు యంసిపిఐయు పోరాటాలు చేస్తున్నదని, జిల్లాలో పార్టీ ప్రజాసంఘాలు ప్రజాసమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తుందని, ఈ ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలక ప్రభుత్వాలకు చరమగీతం పాడాలని, నవంబర్‌లో జరుగు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ సభ్యత్వం ప్రజాసంఘాల నిర్మాణంపై సుదీర్ఘంగా చర్చించుకుని భవిష్యత్ కార్యచరణను రూపొందించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కుంభం సుకన్య, నర్ర ప్రతాప్, గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సబ్బని రాజేంద్రప్రసాద్, కొండ శ్రీనివాస్, ఆరెపల్లి రమేష్, బర్ల స్రవంతి, కాంపల్లి రాధ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.





## వినాయక నవరాత్రులలో భాగంగా అన్నదానం

మంచిర్యాల, ప్రభాతవార్త

వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హమాలివాడ నందుగల పాత వసంత టాకీస్ ఏరియాలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం కోలేటి రవికుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

# మంచిర్యాల వార్త





## క్రీడాకారులకు వార్షిక క్రీడా దుస్తులు పంపిణీ

నస్పూర్, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ ఏరియా క్రీడాకారులకు మంగళవారం జియం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి వార్షిక క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధులను నిర్వర్తిస్తూ, క్రీడలలో నైపుణ్యాన్ని ప్రదర్శించడం హర్షణీయమని అన్నారు. కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయి పోటీల్లో బహుమతులు సాధించి ఏరియా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్వోటు జియం త్యాగరాజు, డిజియం (పర్సనల్)లు పి.గోవింద రాజు, అరవింద్ రావు, డిజియం (ఐఈడి) కె.చిరంజీవులు, స్పోర్ట్స్ హానరరీ సెక్రెటరీ పాలకుర్తి రాజు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ తోట సురేష్, జనరల్ కెప్టెన్ రెక్కల గోపాల్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్స్ ఆధ్వర్యంలో ఘనంగా వాసవీ వారోత్సవాలు

మంచిర్యాల, ప్రభాతవార్త

మంచిర్యాల వాసవీ క్లబ్స్ ఆధ్వర్యంలో వాసవీ వారోత్సవాల ఉత్సవాలను మంగళవారం మంచిర్యాల పట్టణంలో ఘనంగా న్విహించారు. వాసవీ క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా స్థానిక రెన్ సొసైటీ నిర్వహిస్తున్న అనాథ, వృద్ధాశ్రమంలోని వారికి పండ్లు, అన్నదానం నిర్వహించారు. అలాగే వాసవీక్లబ్ కార్యదర్శి నలుమాను ప్రవీణ్ కుమారుడు వర్షిత్ పుట్టిన రోజు సందర్భంగా పండ్లు, బ్రెడ్ అనాథలకు పంపిణీ చశారు. అనంతరం స్థానిక సిపిఐ కార్యాలయంలో అంతర్జాతీయ పాత్రికేయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులను సత్కరించి సమాజంలో పాత్రికేయ వృత్తి గురించి వివరించారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్ క్యాబినేట్ కోశాధికారి పుల్లూరి బాలమోహన్, పాత్రికేయులు మాట్లాడుతూ.. వాసవీక్లబ్ సమాజంలో చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. పాత్రికేయులు కఠిన సమయంలో సైతం ఎన్నో ఒత్తిళ్ళకు గురవుతూ నిజాలను వెలికితీస్తున్నారని అలాంటి వారిని గుర్తించి సత్కరించడం అభినందనీయం అన్నారు. అనంతరం ఉపాధ్యా వృత్తిలో రాణిస్తూ పలువురిని అత్యుత్తమ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాలలో వాసవీక్లబ్ అధ్యక్షడు కేశెట్టి వంశీకృష్ణ, కార్యదర్శి నలుమాసు ప్రవీణ్, వనితా క్లబ్ అధ్యక్షురాలు గౌరిశెట్టి, ధనలక్ష్మి, కార్యదర్శి గంప వాసవి, కోశాధికారి కటకం సునీత, క్లబ్ అధ్యక్షుడు గడ్డం రమాదేవి రమేష్, క్యాబినేట్ కోశాధికారి పుల్లూరి బాలమోహన్, రీజియన్ చైర్మన్ వుత్తూరి రమేష్, జోన్ చైర్మన్లు కాచం సతీష్, కొంకుముట్టి వెంకటేశ్, నాగిశెట్టి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.





# పోషకాహార లోపం లేకుండా పూర్తి చర్యలు

**- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

కుమ్రం భీం జిల్లా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం ఢిల్లీ నుండి నీతి అయోగ్ అధికా రులు జిల్లాలో అమలవుతున్న సీఎస్ఆర్ ప్రాజెక్టు నిర్వహణపై ఏర్పాటు చేసిన వీడియోక్ఫారెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాపోషకాహార లోపాన్ని అధిగమించే విధంగా చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచుతూ అందరికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ఎదుగుదలలోపం, బరువుతక్కువ గల వారి ఆరోగ్య పరిస్థుతులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, పాఠశాలలు, కళాశాల విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దాదాపు 50వేల ఎకరకాల్లో పంట నష్టం జరిగిందని, జిల్లాలో బీఈసి ఏవిఎన్ఎల్,బిడిఎల్,ఎంఐడీహెచ్, ఏఎన్ఐ, హెచ్ఏఎల్ పథకాల అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో ఎంపిక పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని నిర్ణీత గడువులోగా పనులు పూర్తిచేసేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. జల శక్తి అభియాన్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని, జిల్లాలో 10వేల ఎకరాల్లో చిరుధాన్యాల పంట సాగుచేసేందుకు రైతులను ప్రోత్సహిస్తు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో పశు సంపద పెంపొందించడంతో పాటు ఉద్యానవన పంటల సాగుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, విద్య,వ్యవసాయ, వైద్య,ఆరోగ్య, పశు సంవర్ధక, ఉద్యానవనశాఖల అధికారులు పాల్గొన్నారు.



## కాగజ్‌నగర్ డీఎస్పీని కలిసిన పెద్దపల్లి కిషన్‌రావు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, కాగజ్‌నగర్ రూరలన సీఐ నాగరాజు, మంగళవారం వైఎస్సార్ తెలంగాణ పార్టీ సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పెద్దపల్లి కిషన్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి కిషన్‌రావు కాగజ్‌నగర్ డీఎస్పి ఎ.కరుణాకర్, రూరల్ సీఐ నాగరాజులను పూలమాల, శాలువాతో సన్మానించారు. అనంతరం పలు విషయాలను డీఎస్పి కరుణాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ కాగజ్‌నగర్ మండల అధ్యక్షుడు సందీప్, ప్రధాన కార్యదర్శి నాగన్న, ఉపాధ్యాక్షుడు కిరణ్, జాయింట్ సెక్రటరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.





## పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహుమతి

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

బదిలీపై వెళ్తున్న పాఠశాల ఉపాధ్యాయురాలు ఆమె జ్ఞాపకార్థం వాటర్ ఫిల్టర్‌ను బహుమతిగా అందజేశారని డీఈఓ అశోక్ పేర్కొన్నారు. మంగళవారం బూరుగూడలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ని డీఈఓ అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తు బదిలీపై వెళ్తున్న కళ్యాణి పాఠశాల స్వచ్ఛ నీటి అవసరాలను తీర్చడానికి రూ. 50వేలు విలువ గల వాటర్ ఫిల్టర్‌ను పాఠశాలకు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల సహాయ కమీషనర్ ఉదయ్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద అన్నదానం చేసిన ఎమ్మెల్యే దంపతులు

ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త

ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ గణేష్ మండలి వద్ద ఖానాపూర్ ఎమ్మెల్యే దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా టిజిఓ అధ్యక్షులు అజ్మీరా శ్యామ్‌నాయక్‌ని విద్యానగర్ గణేష్ మండలి సభ్యులు ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ సభ్యులు శ్యామ్ నాయక్‌కి చిరు సన్మానం చేశారు. ఈ సందర్భంగా శ్యామ్‌నాయక్ మాట్లాడుతూ అన్నదానం చేయడం గొప్ప పుణ్య కార్యక్రమం అని ప్రతీ ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడేలా మంచి పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సీఐ అజయ్‌బాబు, ఎస్ఐ రజనికాంత్, విద్యాసాగర్, యూత్ సభ్యులు, ఖానాపూర్ పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.





## ఆసరా పింఛన్ కార్డుల పంపిణీ

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన ఆసరా పింఛన్ కార్డులను జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు అందజేశారు. మంగళవారం మండలంలోని ఎల్లారం గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతులకు పింఛన్ కార్డులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటి వరకు అర్హులైన 53 మందికి మంజూరయ్యాయని మిగిలిన వారికి త్వరలోనే మంజూరయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీతారాం, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపిటిసి నిర్మల, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## 11,11,116 నోట్ల కరెన్సీతో గణనాథుడికి అలంకరణ

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త

*కాగజ్‌నగర్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన గణనాథుడికి నవరాత్రుల్లో భాగంగా మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 11,11,116 నోట్ల కరెన్సీతో అలంకరించారు. ఈ అలంకరణలో గణనాథుడు ప్రత్యేక రూపంలో దర్శనమిస్తున్నాడు. దీనిలో భాగంగా ప్రతీ రోజు ప్రత్యేక మంగళహారతులు నిర్వహిస్తున్న మహిళలకు వైశ్యసంఘం ఆధ్వర్యంలో బహుమతులను అందిస్తున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా సంఘం వారు పాల్గొన్నారు.*

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేషస్పందన

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త



కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్‌పంప్ ఏరియాలో గల ప్రజాలైఫ్‌కేర్ ఆసుపత్రిలో ప్రతీ మంగళవారం ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరానికి 51 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 22 మందికి ఆపరేషన్ అవసరమని వారికి విడల వారిగా ఆపరేషన్‌లు నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు. ప్రతీ మంగళవారం నిర్వహించబడే వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షుడు పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

## 44వ రోజుకు చేరుకున్న వీఆర్‌ఏల సమ్మె

పెంబి,ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న వీఆర్‌ఏల సమ్మె 44వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పెంబి మండలంలో సమ్మె చేస్తున్న వీఆర్‌ఏలను, పెంబి మండలాన్ని జిల్లా జేఏసి చైర్మన్ జమల్ మరియు వీఆర్‌ఏల జిల్లా అధ్యక్షుడు భోజన్న సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం న్యాయమైన వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్‌ఏలు, బుచ్చన్న, అశోక్, రాజు,ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ వాహనాలకు పోలీస్ సైరన్

- అర్ధరాత్రి వేళ అక్రమదందాలకు వినియోగం
- చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న పోలీస్ శాఖ



**మెట్‌పల్లి - ప్రభాతవార్త:** అత్యవసర సమయాల్లో ఉపయోగించే పోలీస్, అంబులెన్స్‌ల సైరన్‌లను అక్రమ దందాలకు వినియోగిస్తున్నారు. అత్యవసర సేవలకు ఉపయోగించే సైరన్‌లను ఇతర పనులకు ఉపయోగించరాదు అనే నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అంబులెన్స్, పోలీస్ సైరన్‌లను ప్రైవేట్ వాహనాలకు వినియోగించరాదని నిబంధనలు ఉన్నా...అవి ఇక్కడ అమలు కావడం లేదు. ఇష్టారాజ్యంగా ప్రైవేట్ వాహనాలకు పోలీస్ సైరన్‌లను ఏర్పాటు చేసి రద్దీ ప్రాంతాలలో, అతివేగం కోసం, అర్ధరాత్రి వేళ అక్రమ దందాలకు వినియోగిస్తూ సామాన్య జనాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ప్రైవేట్ వాహనాలు పోలీస్ సైరన్ వేయగానే సామాన్య జనం ముఖ్యమైన వ్యక్తులు, అత్యవసర వాహనంగా భావించి అడ్డు తప్పుకోవడం కోసం ఇబ్బందులకు గురవుతున్నారు.కానీ ప్రైవేట్ వాహనదారులు మాత్రం తమ ఇష్టారాజ్యం అన్నట్లుగా అనాధికారికంగా సైరన్ మోగించి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని మెట్‌పల్లితో పాటు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలలో పలు ప్రైవేట్ వాహనాలకు పోలీస్ సైరన్‌లను ఏర్పాటు చేసుకున్నారు. ఈ వాహనాలు పగలు, రాత్రి అంటూ తేడా లేకుండా పోలీస్ సైరన్‌లతో నడిరోడ్డుపై చక్కర్లు కొడుతున్నాయి. మరీ ముఖ్యంగా నేతల అండదండలతో ప్రైవేట్ వాహనాలకు పోలీస్ సైరన్‌లను ఏర్పాటు చేసుకుని విచ్చలవిడిగా వాహనాలను నడుపుతున్న తీరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కొందరు అర్ధరాత్రి వేళ అక్రమ వ్యాపారం చేసే వ్యక్తులు తమ వాహనాలకు పోలీస్ సైరన్‌లను ఏర్పాటు చేసి తమ దందాలను దర్జాగా కొనసాగిస్తున్నారు. కీలక నేత అండదండలు ఉండడంతో ఈ ప్రైవేట్ వాహనాల యాజమానులు నేతల పేర్లతో పోలీసులపై ఒత్తిడి తెచ్చి పోలీస్ సైరన్ వ్యవహారంలో తాము అడింది ఆట పాడింది పాట అన్నట్లుగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అర్ధరాత్రి వేళ ఇసుక, గుట్కా, ఇతర చీకటి దందాలు సాగించే వ్యక్తులు సైతం వాహనాలకు సైరన్ ఏర్పాటు చేసుకుని రాత్రివేళ హల్‌చల్ చేస్తున్నారు. నేతల అండదండలతో రెచ్చిపోయి సైరన్ ఏర్పాటు చేసుకుని పోలీస్ శాఖకు మాయని మచ్చ తేవడంతో పాటు, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న తీరు ఆందరిని విస్మయానికి గురి చేస్తుంది. పోలీస్ అధికారులు ఇప్పటికైనా ప్రైవేట్ వాహనాల సైరన్‌ల పట్ల దృష్టిపెట్టి కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. డివిజన్ పరిధిలోని ఏ మండలంలో ఎవరెవరు తమ వాహనాలకు సైరన్ వాడుతున్నారు అనే సమాచారం పోలీసులకు ఉన్నప్పటికి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. సైరన్ వాడే వారికి అధికార పార్టీ అండదండల వల్ల పోలీసులు సైతం మిన్నకుండి పోతున్నారు. సైరన్ వాడే వారికి అధికార పార్టీ అండదండల వల్ల పోలీసులు సైతం మిన్నకుండి పోతున్నారు అనే వాదనలు వినిపిస్తున్నాయి. అత్యవసర సమయాల్లో ఉపయోగించే అంబులెన్స, పోలీస్ సైరన్ ప్రైవేట్ వ్యక్తులు ఎలా వినియోగిస్తారు ? పోలీసులు ఎందుకు చోద్యం చూస్తున్నారు అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ వ్యవహారం పట్ల పోలీసులు ఇప్పటికైనా కఠినంగా వ్యవహరించకపోతే పరిస్థితి చేజారి, ఇతరులు సైతం ఇవే సైరన్‌లను తమ వాహనాలకు ఏర్పాటు చేసుకునే ప్రమాదం పొంచి ఉంది.

# పోలీసులు అంకితభావంతో జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలి

- వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**వేములవాడ, ప్రభాతవార్త :** పోలీసు అధికారులు, సిబ్బంది అంకితభావం, జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని, రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ల పరిసరాలను సందర్శించి పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణపై పరిశీలించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటెనెన్స్ చేసే రిసెప్షన్, జిడి ఎంట్రీ తదితర ప్రతి రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్లలో అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టికల్ ్స, కోర్టు డ్యూటీ, రిసెప్షన్, బ్లూ కోల్ట్, పెట్రోల్ మొబైల్, క్రైమ్ టీమ్స్, టెక్ టీమ్స్ పనితీరు పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ, పెట్రోలింగ్ విజుబుల్ పోలీసింగ్‌లను పెంచాలన్నారు. పోలీస్ స్టేసన్ల పరిధిలోని పాత నేరస్తులు సస్పెక్ట్‌లు, రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలన్నారు. చట్ట వ్యతిరేక





కార్యకలాపాలకు ఎవరైనా చేపడుతుంటే సమాచారం అందించిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. సైబర్ నేరాల విషయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారం ప్రాధాన్యతగా విధులుండాలని ఆదేశించారు. లా అండ్ ఆర్డర్, నేరాల నివారణ వ్యూహాలపై ఎస్పీ సిబ ్బందితో చర్చించారు. స్టేషన్‌లోని సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఏదైనా నేరం జరిగినప్పుడు సరైన సమాచారాన్ని ఆధునికతను ఉపయోగించి నేరస్తులను గుర్తించి వారికి కోర్టుల ద్వారా శిక్షపడేలా చేసి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయం, రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఎస్పీ వెంట డీఎస్పీ నాగేంద్రచారి, సీఐలు భన్సీలాల్, వెంకటేష్, ఎస్ఐ నాగరాజు సిబ్బంది ఉన్నారు.

# నిర్మాణమై ఆరు నెలలు.. ప్రారంభానికి ఇంకెన్నాళ్లు?

- ధర్మారంలో ప్రారంభానికి నోచుకోని విద్యుత్ సబ్‌స్టేషన్
- లోవోల్టేజ్ సమస్యలు తీరదేప్పుడు - పట్టించుకోని అధికారులు, పాలకులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో అప్రకటిత కరెంట్‌తో ఇబ్బందులు పడకుండా విద్యుత్ సబ్‌స్టేషన్‌లు నిర్మాణానికి పెద్దపీట వేసింది. అందులో భాగంగా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో రూ. కోటి 10 లక్షల వ్యయంతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టింది. పనులు దక్కించుకున్న సదర్ కాంంట్రాక్టర్ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి చేసుకొని ఆరు నెలలు గడుస్తుంది. కానీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించేందుకు పాలకులు, అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు.దీంతో లోవోల్టేజి సమస్యలతో ధర్మారం, మల్కపేట,కనగర్తి గ్రామాల ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులుగా తమ గ్రామానికి సబ్‌స్టేషన్ కావాలని స్థానికులు పోరాటం చేసి సాధించుకున్నారు. కానీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం పనులు పూర్తి చేసుకోని, ప్రజలకు సేవలందించేందుకు సబ్‌స్టేషన్ సిద్ధంగా ఉంది. విద్యుత్ సబ్‌స్టేషన్ వినియోగంలోకి తీసుకవచ్చి, ప్రజలుకు నాణ్యమైనా కరెంట్‌ను అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడం పై




స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సబ్‌స్టేషన్ ప్రారంభమైతే ధర్మారం, మల్కపేట,కనగర్తి గ్రామాలకు నాణ్యమైనా విద్యుత్ అందుతుంది. దీంతో దీర్ఘకాలికంగా ఉన్న లోవోల్టేజి సమస్యలు తీరిపోతాయి. ఇప్పటికైనా అధికారులు,పాలకులు స్పందించి, వెంటనే విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభించి, ప్రజలకు వినియోగంలోకి తీసుకరావాలని కోరుతున్నారు. లేని పక్షంలో సబ్‌స్టేషన్ ఎదుట ఆ ందోళన చేపడతమని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# ఓసిపి 3 సిహెచ్‌పిని సందర్శించిన ఆర్జీ 2 జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 సిహెచ్‌పిని ఏరియా జిఎం ఎ.మనోహర్ మంగళవారం సందర్శించారు. ఏరియా జిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత సిహెచ్‌పిలో జరుగుతున్న బొగ్గు రవాణా, అభివృద్ధి పనులపైన ప్రత్యేక దృష్టి సారించారు. సైలో బంకర్ ద్వారా రవాణా అవుతున్న బొగ్గు వివరాలను తెలుసుకున్నారు. 6 సిఎస్‌పిలో నిర్మాణంలో ఉన్న పలు అభివృద్ధి పనులతను పరిశీలించారు. ఓసిపి 3 గ్లోబల్ వాషరీ వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే లైన్ పనులను, నూతనంగా నిర్మిస్తున్న 140 టన్నుల వే బ్రిడ్జి పనులను, 140 టన్నుల ఎలక్ట్రానిక్ ఇన్ మోషన్ వే బ్రిడ్జీ పనులు, బొగ్గు అవసరాల దృష్ట్యా సకాలంలో నిర్మాణం పనులను పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు వారి వెంట ఎస్ఓటూజిఎం ఎస్.సాంబయ్య, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, డిజిఎం సివిల్ ధనుంజయ, ఎస్ఇ సిహెచ్‌పి జి.సదానందం, మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఇఇ సివిల్ వినయ్ సాగర్ తదితరులున్నారు.

# కార్మిక రత్న జాతీయ అవార్డుకు జక్కుల దామోదర్ ఎంపిక



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** కార్మిక రత్న నేషనల్ అవార్డు 2022కు సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఇపి ఫిట్టర్ జక్కుల దామోదర్ ఎంపికయ్యారు. ఈ మేరకు అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాక్రిష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. నవంబర్ 13న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 3వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా జక్కుల దామోదర్‌కు కార్మిక రత్న నేషనల్ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. అవార్డు లెటర్ అందజేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం.గౌతం, రాష్ట్ర కో ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, రాష్ట్ర నాయకులు పానుగంటి రాజలింగం, బాదె వెంకటేశ్వర్లు, ఇరుగురాల్ల శ్రీనివాస్ ఉన్నారు.

# సంక్షేమ హాస్టళ్లలో స్వచ్ఛ వారోత్సవాలు నిర్వహించాలి

- కలెక్టర్ ఆర్‌వి కర్ణన్



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ఆశ్రమ పాఠశాలల్లోని వసతి గృహాల్లో స్వచ్ఛ వారోత్సవాల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ సంక్షేమ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సెప్టెంబర్ 6 నుంచి నిర్వహించనున్న స్వచ్ఛ వారోత్సవాల కార్యక్రమ నిర్వహణపై అదనపు కలెక్టర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ సమీక్షించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ వారోత్సవాలను ప్రణాళిక బద్దంగా చేపట్టి విజయవంతం చేయాలన్నారు. తరగతులకు ఇబ్బందులు కలుగకుండా ఇతర సమయాలలో పాఠశాలలో పాఠశాల, వసతి గృహాల ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించాలని, అందుకు అధికారులు ప్రధానోపాధ్యాయులతో వర్చువల్ సమావేశాలను నిర్వహించి దిశానిర్దేశం చేయాలని సూచించారు. పాఠశాలలు, వసతి గృహాలలోని సమస్యలపై జిల్లా అధికారులకు మొదటగా సమాచారం అందించాలని పేర్కొన్నారు. వసతిగృహాలను తరచూ తనిఖీలు నిర్వహించాలని, కార్యక్రమ నిర్వహణపై అధికారులు చేపట్టే రోజువారీ పనులను గురించి వాట్సాప్ గ్రూప్ ద్వారా తెలియజేయాలని పేర్కొన్నారు. వసతి గృహాలలో విద్యార్థులకు వేడినీటి స్నానం కొరకు ప్రతిపాదనలను పంపించాలని సూచించారు. ఫ్యాన్లు, లైట్లు, సిసి కెమెరాలు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు సరిగా పనిచేసేలా చూడాలని, టాయిలెట్లు శుభ్రం చేయించాలని, నీరు నిలువ లేకుండా చూడాలన్నారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా చూడాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వాట్సాల్ టోప్పో, జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్‌రావు, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు నేతినియాల్, గంగారా, రాజ్ మనోహర్‌రావు, మధుసూధన్‌రావు, ఈడబ్ల్యూఐడిసి ఈఈ విరూపాక్షి, డిసివోలు, ఆర్‌సివోలు, కేజిబివి స్పెషల్ అధికారులు, మోడల్ స్కూల్ ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.